


RNI NO.TGTEL/25/A5224

# జోర్దార్

JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక

అవినీతి అంతం - మా పంతం




కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 260 బుధవారం, అక్టోబర్ 07 2026 , పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

## వ్యవసాయ శాఖలో నకిలీ సర్టిఫికెట్ల కలకలం..

# చర్యలు ఎక్కడ?

**హైదరాబాద్ జోర్దార్ నిఘా విభాగం**

రైతులకు అండగా నిలవాల్సిన వ్యవసాయ శాఖలోనే ఉద్యోగుల విద్యార్హతలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారన్న ప్రశ్నలు తాజాగా చర్చనీయాంశంగా మారాయి. నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత కూడా కొందరిపై చర్యలు తీసుకోకపోగా, పదోన్నతులు కల్పించడంపై ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అసెంబ్లీలో ప్రశ్నించడం ప్రాధాన్యం సంతరించుకుంది.వ్యవసాయ శాఖలో విద్యార్హతల పరిశీలనలో 28 మంది అనర్హులుగా తేలినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సంఖ్య అధికారిక విచారణలో నిర్ధారణ అయితే.. వారిపై ఇప్పటివరకు ఎలాంటి శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు? నియామకాలు రద్దయ్యాయా? వారి సర్వీస్ రికార్డులను పునఃపరిశీలించారా? అనర్హతపై విచారణ కొనసాగుతున్న సమయంలో వారికి పదోన్నతులు, ఇతర ప్రయోజనాలు ఎలా కల్పించారన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.వ్యవసాయ రంగంలో ఉద్యోగులకు నిర్దిష్ట విద్యార్హతలు, గుర్తింపు పొందిన విద్యాసంస్థల ధ్రువపత్రాలు కీలకం. అయితే నాన్-ఐకార్ సంస్థల నుంచి పొందిన డిగ్రీలు లేదా అనుమానాస్పద సర్టిఫికెట్ల ఆధారంగా కొందరు ఉద్యోగాల్లో చేరారన్న ఆరోపణలు




వినిపిస్తున్నాయి. సంబంధిత విద్యాసంస్థలకు గుర్తింపు ఉందా? సర్టిఫికెట్లు అసలైనవేనా? నియామక సమయంలో అర్హతలను ఎవరు పరిశీలించారు? ధ్రువీకరణలో లోపాలు జరిగితే అందుకు బాధ్యులెవరన్న అంశాలపై సమగ్ర విచారణ జరపాలన్న డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి

మరోవైపు వ్యవసాయ శాఖ ఓఎస్డీ విద్యార్హతపైనా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన పొందిన డిగ్రీ, దాన్ని జారీ చేసిన విద్యాసంస్థ గుర్తింపుపై స్పష్టత రావాల్సి ఉంది. అయితే ఓఎస్డీ డిగ్రీ నకిలీదని నిర్ధారించే అధికారిక ఆధారాలు ఇప్పటివరకు బహిర్గతం కాలేదు. సంబంధిత విశ్వవిద్యాలయం లేదా ప్రభుత్వం ఇచ్చే అధికారిక ధ్రువీకరణతోనే ఈ అంశంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.ఉద్యోగుల విద్యార్హతలపై ఆరోపణలు వచ్చినప్పుడు సర్టిఫికెట్లను పునఃపరిశీలించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ వ్యవహారంలో విచారణ ఫైళ్లు ఏ దశలో ఉన్నాయి? ఎవరి వద్ద పెండింగ్‌లో ఉన్నాయి? విచారణ పూర్తికాకముందే కొందరికి పదోన్నతులు ఎలా లభించాయి? అన్న ప్రశ్నలకు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైతుల ప్రయోజనాలతో ముడిపడిన కీలక శాఖపై నమ్మకం దెబ్బతినకుండా ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను బహిర్గతం చేయాలని పలువురు కోరుతున్నారు.

## ఎర్రవల్లి భూముల

# లెక్కలు తేల్చండి.

### అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు

**సిద్దిపేట జిల్లా, అక్టోబరు 6 :**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి, శివారు వెంకటాపురం గ్రామాల భూముల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. రెండు గ్రామాల్లో సర్వే వివరాలను సీఎంకు అధికారులు తెలిపారు. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామ పరిధిలో సర్వే నంబర్ - 325లో మొత్తం 388 ఎకరాల భూమి ఉందని అధికారులు తెలిపారు. రెవెన్యూ అధికారుల సర్వేలో 343 ఎకరాలు మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. సర్వే నంబర్‌లో 45 ఎకరాల భూమి కనిపించలేదని అధికారులు చెప్పుకొచ్చారు. ఆ 45 ఎకరాలు ఎక్కడుందో తేల్చాలని అధికారులను సీఎం ఆదేశించారు.ఆ భూమి గుర్తింపు కోసం ఎర్రవల్లి, శివారు వెంకటాపురం గ్రామాల్లో సర్వే నోటిఫికేషన్ విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆ భూమి సరిహద్దులో ఉన్న మా జీ ముఖ్యమంత్రి



కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు రెవెన్యూ రికార్డులు సబ్‌మిట్ చేయాలని నోటీసులు అధికారులు జారీ చేయనున్నారు. సర్వే నంబర్ - 325లో ఉన్న భూమిని స్థానిక అర్హులైన రైతులకు ప్రభుత్వం పంపిణీ చేయనున్నారు. సర్వే నంబర్ - 325లో తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాల కోసం తెలంగాణ అమరవీరుల కాలనీ నిర్మాణం చేయాలని సీఎం ఆదేశించారు.

## ఉపఎన్నిక వస్తుందో రాదో తెలియదు..

# ప్రచారం మాత్రం జోరుగా!

**(కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి)**

హుజురాబాద్ నియోజకవర్గంలో ఉపఎన్నిక జరుగుతుందా? లేదా? అన్నది ఇంకా తేలలేదు. ఎథిక్స్ కమిటీ నిర్ణయం కోసం రాజకీయ వర్గాలు, ప్రజలు ఎదురుచూస్తున్నారు. అయితే నిర్ణయం వెలువడకముందే నియోజకవర్గంలోని గ్రామాల్లో మాత్రం ఎన్నికల సందడి మొదలైంది. గత పది రోజులుగా హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లంతకుంట, వీణవంక, కమలాపూర్ మండలాల్లో రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ఆశావహుల కదలికలు పెరిగినట్లు తెలుస్తోంది.

**వేడుకలే ప్రచార వేదికలు**

బతుకమ్మ, వినాయక చవితి వేడుకల సందర్భంగా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో రాజకీయ నాయకులు, ఆశావహులు విస్తృతంగా పాల్గొంటున్నట్లు సమాచారం. ఇటీవల వినాయక విగ్రహాల వద్ద జరిగిన కార్యక్రమాల్లోనూ రాజకీయ ప్రచారం కనిపించగా.. ప్రస్తుతం బొడ్డెమ్మ ఆటల సందర్భంగా కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో గ్రామాల్లో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలకు సైతం రాజకీయ రంగు పులుముకుంటోందన్న చర్చ సాగుతోంది.

**అభ్యర్థులు ఎవరో తెలియకముందే..**

ఉపఎన్నిక వస్తుందా? రాదా? అన్నది స్పష్టతకు రాకముందే గ్రామస్థాయి నుంచి మండల, నియోజకవర్గ స్థాయి వరకు రాజకీయ సమీకరణాలపై చర్చలు మొదలయ్యాయి. ప్రధాన రాజకీయ పార్టీల నుంచి అధికారికంగా అభ్యర్థులు ఎవరన్నది ఇంకా ఖరారు కాకపోయినా.. పలువురు ఆశావహులు మాత్రం తామే పోటీలో ఉన్నట్లుగా సామాజిక మాధ్యమాలు, వాట్సాప్




గ్రూపుల్లో ప్రచారం చేసుకుంటున్నట్లు సమాచారం.

**ఉద్యోగానికి రాజీనామా.. పోటీకి సన్నాహాలు?**

ఇదే క్రమంలో ఆదిలాబాద్ నియోజకవర్గానికి చెందిన ఓ పోలీసు అధికారి ఉద్యోగానికి రాజీనామా చేసి హుజురాబాద్ ఉపఎన్నికలో పోటీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారన్న ప్రచారం కూడా రాజకీయ వర్గాల్లో సాగుతోంది. నియోజకవర్గానికి దూరంగా ఉన్న కొందరు రాజకీయ నాయకులు, ఆశావహులు సైతం సామాజిక మాధ్యమాల ద్వారా తమ ఉనికిని చాటుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

**8న ఏం తేలనుంది?**

పాడి కౌశిక్‌రెడ్డి వ్యవహారంపై తెలంగాణ అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ అక్టోబర్ 8న మరోసారి సమావేశం కానుంది. కౌశిక్‌రెడ్డి వివరణను పరిశీలించి తదుపరి నిర్ణయం తీసుకునే అంశం కమిటీ ముందుంది.అయితే ఎథిక్స్ కమిటీ నిర్ణయం, అనంతరం జరిగే రాజ్యాంగబద్ధమైన తదుపరి ప్రక్రియలపై ఆధారపడి మాత్రమే హుజురాబాద్‌లో ఉపఎన్నికపై స్పష్టత వచ్చే అవకాశం ఉంటుంది. ప్రస్తుతానికి మాత్రం ఉపఎన్నికపై అధికారిక స్పష్టత లేకపోయినా.. నియోజకవర్గంలో రాజకీయ వేడి మాత్రం ముందుగానే రాజుకుంది.

**ఓట్ల పండుగకు సిద్ధమవుతున్నారా?**

గతంలో ఉపఎన్నికను ఎదుర్కొన్న హుజురాబాద్ ఓటర్లకు మరోసారి ఎన్నికల సందడి కనిపించనుందా? అన్న ఆసక్తి నెలకొంది. అక్టోబర్ 8న ఎథిక్స్ కమిటీ నిర్ణయం వెలువడే అవకాశం ఉండటంతో అందరి చూపు అటువైపే ఉంది. నిర్ణయం ఏమవుతుందో తెలియకపోయినా.. గ్రామాల్లో మాత్రం ఎన్నికల గంట మోగినట్టే రాజకీయ కదలికలు వేగం పుంజుకోవడం ఇప్పుడు హుజురాబాద్‌లో చర్చనీయాంశంగా మారింది.

## మోదీ, షా, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారు

# వారు చేసింది దేశద్రోహమే



**న్యూ ఢిల్లీ :**

ప్రధాని మోదీ మోదీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ నలుగురూ కలిసి దేశానికి వ్యతిరేకంగా 'ఓటు చోరీ' కుట్రకు పాల్పడ్డారని, ఇది ముమ్మాటికీ 'దేశద్రోహం' అని స్పష్టం చేశారు. భవిష్యత్తులో వీరిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం తథ్యమని హెచ్చరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎన్నికల సంఘం తీరుకు నిరసనగా మంగళవారం ఇండియా కూటమి ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలు కదం తొక్కారు. పార్లమెంట్ భవనం నుంచి ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దాదాపు 300 మంది ఎంపీలు ర్యాలీగా వెళ్లారు. అయితే ఆకాశ్ వాణి భవన్, నీతి ఆయోగ్ కార్యాలయాల సమీపంలో భద్రతా సిబ్బంది రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఇతర ఎంపీలను అడ్డుకోవడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

## రాహుల్ గాంధీ.. నీ కీలుబొమ్మని

# అదుపులో పెట్టుకో!



**హైదరాబాద్:** బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్, సీనియర్ నాయకుడు మన్నె క్రిశాంక్‌ను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచు కుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ అవినీతి బాగోతాన్ని ఆధారాలతో సహా బయ టపెట్టినందుకే కక్షపూరితంగా క్రిశాంక్‌పై అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేశారని మండిపడ్డారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీని నేరుగా ట్యాగ్ చేస్తూ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా కేటీఆర్ పదునైన పదజాలంతో ఘాటు విమర్శలు గుప్పించారు. రాహుల్ గాంధీ వైఖరిని ఎండగడుతూ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. "మిస్టర్ రాహు ల్ గాంధీ.. దేశం అంతటా తిరుగుతూ రాజ్యాంగం గురించి గొప్పగా ప్రబోధాలు చేస్తారు. కానీ తెలంగాణలో మాత్రం మీ కీలుబొమ్మ రేవంత్ రెడ్డి ద్వారా పూర్తి అప్రజాస్వామిక, అరాచక పాలనను సాగిస్తున్నారు. దేశానికి ప్రధాని కావాలనుకునే వ్యక్తి ఇంత పిరికివాడి లా, దౌర్జన్యకారుడిలా వ్యవహరించడం సిగ్గుచేటు.వీధుల్లో తిరుగుతూ 'ఓటు దొంగ' అంటూ పెద్దపెద్ద నినాదాలు చేసే రాహుల్ గాంధీ.. కుర్చీలో కూర్చోబెట్టారు. ఇక్కడ ఎమ్మెల్యేల ఫిరాయింపులను బాహాటంగా ప్రోత్సహిస్తూ ఖూనీ చేస్తున్నారు.

# తెలంగాణలో కరవు పరిస్థితులు

- తెలంగాణలో 320 మండలాల్లో తీవ్ర కరవు పరిస్థితులు
- ఎల్ నినో ప్రభావంతోనే ఈ పరిస్థితి అని ప్రాథమిక అంచనా
- సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు సీఎస్ ఆదేశం
- కరవుపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్న ప్రభుత్వం



**హైదరాబాద్ :**ఎల్ నినో ప్రభావంతో తెలంగాణలో కరవు తీవ్రత ఆందోళ నకరంగా మారింది. ప్రాథమిక అంచనాల ప్రకారం, రాష్ట్రంలోని 18 జిల్లాల్లో గల 320 మండలాల్లో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నట్లు అధికారులు మంగళవారం వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 621 మండలాలు ఉండగా, అందులో సగానికి పైగా మండలాలు కరవు కోరల్లో చిక్కుకున్నట్లు స్పష్టమవుతోంది.ఈ నేపథ్యంలో, రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులపై తక్షణమే సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జజూ అధికారులను ఆదేశించారు. డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రణాళిక, రెవెన్యూ, భూగర్భ జల, వ్యవసాయం, పంచాయతీ రాజ్ వంటి వివిధ శాఖల నుంచి పూర్తి సమాచారాన్ని సేకరించి, నిబంధనల ప్రకారం కరవు మండలాలను గుర్తించాలని సూచించారు. నైరుతి రుతుపవనాల (జూన్-సెప్టెంబర్) వర్షపాతంతో పాటు 12 ప్రామాణికాంశాలను పరిగణనలోకి తీసుకుని అక్టోబర్ చివరి నాటికి నివేదికను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఎల్ నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించినందున, దీనికి అవసరమైన సమగ్ర సమాచారంతో మరో నివేదికను సిద్ధం చేయాలని సీఎస్ ఆదేశించారు. కరవు పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు కేంద్ర ప్రకటించి, రాష్ట్రానికి తగిన ఆర్థిక సాయం అందించాలని కోరనుంది.ఈ ఏడాది నైరుతి రుతుపవనాల కాలంలో తెలంగాణలో 17 శాతం వర్షపాతం లోటు నమోదైంది. గతంలో సుమారు 235 మండలాల్లో కరవు పరిస్థితులు ఉండవచ్చని అంచనా వేయగా, తాజా అంచనాల్లో ప్రకారం ఆ సంఖ్య 320కి పెరిగింది.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



# సంపాదకీయం



## నకిలీ మందుల కట్టడి ఎక్కడ?

కరోనా మహమ్మారి వ్యాపించిన సమయంలో 202122 లో కొవిషీల్డ్ వ్యాక్సిన్ దుష్ప్రభావంతో దాదాపు ఎనిమిది మంది పిల్లలు ప్రాణాలు కోల్పోయిన భయంకర సంఘటన తెలిసిందే. దీనిపై ఆ కుటుంబాలు న్యాయపోరాటం సాగించాయి. అలాగే ఆస్ట్రాజెనెకా తయారు చేసిన ఈ వ్యాక్సిన్‌ను మార్కెట్‌నుంచి తొలగించవలసి వచ్చింది. సరైన పరీక్షలు లేకుండానే ఈ వ్యాక్సిన్‌ను మార్కెట్ లోకి తీసుకు వచ్చారన్న ఆరోపణలు వచ్చాయి. ఔషధాల నాణ్యతపై సమగ్ర పరిశీలన, పర్యవేక్షణ లేకపోవడంతో ఇలాంటి దుర్ఘటనలు జరుగుతుంటాయి. దేశంలో ప్రస్తుతం నకిలీ, నాసిరకం, కల్తీ లేదా కాలం చెల్లిన మందులకు సంబంధించిన సమస్యలు విపరీతంగా ఉంటున్నాయి. ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్ (ప్రపంచ ఔషధ కేంద్రం)గా ఎదగాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టుకున్నప్పటికీ దానికి తగిన స్థాయిలో కఠినమైన పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, వ్యవస్థలు అమలు కావడం లేదు. ఇవి 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంపై ఉన్న నిబ్బరాన్ని దెబ్బతీస్తున్నాయి. మందుల నాణ్యత వల్లనే రోగుల జీవితాలు ఊపిరిపోసుకుంటాయి. నకిలీ మందులతో ప్రాణాలు పోతాయి. ఇటీవల కలుషితమైన దగ్గు మందుల (కఫ్ సిరప్స్) కారణంగా దేశం లోనే కాకుండా ప్రపంచం లోని ఇతర ప్రాంతాల్లో కూడా మరణాలు సంభవించడం ఎంతో ఆందోళన కలిగించింది. ఈ నేపథ్యంలో బెంగళూరు లోని నకిలీ మందుల రాకెట్ బయటపడడం సంచలనం కలిగించింది. కర్ణాటకలో దాదాపు 90కి పైగా ఆస్పత్రులు, క్లినిక్‌లు, మెడికల్ షాపులకు నకిలీ ప్రాణరక్షణ మందులు సరఫరా చేసిన రాకెట్ బయటపడింది. బెంగళూరు లోని ఒక ఫార్మసీతో కుమ్మక్కై ఇదంతా సాగించినట్టు అధికారులు గుర్తించగలిగారు. ఈ నకిలీ మందుల్లో పెద్ద మొత్తం హిమాచల్‌ప్రదేశ్, తెలంగాణ లోని కొన్ని ప్రాంతాల నుంచి సరఫరా అయినట్టు వెల్లడైంది. ఈ రాకెట్ నడుపుతున్న వారిలో ఇప్పటివరకు ఐదుగురిని అరెస్టు చేశారు. అసలు సూత్రధారి అజర్‌బైజాన్‌లో తలదాచుకున్నట్టు తెలుస్తోంది. ఆగస్టు 18న బెంగళూరు శివారు బిడాది సమీపంలో ఒక ఫామ్ హౌస్‌పై పోలీసులు, ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్టేషన్ అధికారులు దాడి చేసి రూ. 4.91 కోట్ల విలువైన కాలం చెల్లిన మందులను పట్టుకున్నారు. ఈ నకిలీ మందులను ప్రపంచ వ్యాప్తంగా పేరున్న ప్రముఖ ఫార్మా కంపెనీల పేర్లతో కొత్త ప్యాకెట్లలో తిరిగి ప్యాక్ చేసి విక్రయిస్తున్నారని బయటపడింది. ఈ రాకెట్ కర్ణాటక రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా ఎంతవరకు విస్తరించిందో తెలియాల్సి ఉంది. ఈ స్కామ్‌లో ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే ఈ నకిలీ మందుల్లో అత్యధిక భాగం 'సెఫియావిజెంట్ 2.5 ఇంజెక్షన్' ఉండడం, దీనిని క్యాన్సర్‌కు సంబంధించిన అత్యవసర చికిత్సలో కీలకమైన మందుగా ప్రచారం చేయడం గమనార్హం. మొత్తం ఈ ఇంజెక్షన్ వైల్స్ 5640 వరకు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 3.38 కోట్లు. మొత్తం రూ. 4.91 కోట్ల విలువైన నకిలీ మందుల స్వాధీన వ్యవహారంలో ఇదే ప్రధాన భాగం. ఈ వయల్స్ నకిలీ, ధ్రువీకరణ లేని తయారీ సంస్థలకు సంబంధించినవిగా, అలాగే వాటిపై నకిలీ లేబుళ్లు ఉండడం, గడువు ముగిసిపోయిన పదార్థాలను ఉపయోగించడం వంటి అక్రమాలు గుర్తించబడ్డాయి. దీంతో ఆరోగ్య అధికారులు ఈ మందుల బ్యాచ్ నంబర్లను అధికారిక పోర్టళ్లలో బ్లాక్ చేశారు. తద్వారా వాటి వినియోగాన్ని అడ్డుకోగలిగారు. దీనిపై కర్ణాటక ఆరోగ్యమంత్రి యుటి ఖాదర్ కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ లోని సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్‌కు లేఖ రాశారు. ఈ రాకెట్‌కు సంబంధించిన కచ్చితమైన స్వరూపం, పరిధి, ఏయే ప్రాంతాలకు విస్తరించిందో గుర్తించడానికి కర్ణాటకలో కొనసాగుతున్న సిట్ దర్యాప్తునకు సహాయపడేందుకు కేంద్ర స్థాయి డ్రగ్ పర్యవేక్షణ అధికారులను పంపించాలని కోరారు. ఈ రాకెట్‌తో అంతర్రాష్ట్ర సంబంధాలు ఉన్నాయా? అన్న కోణం లోనూ దర్యాప్తు సాగుతోంది. ఔషధాల సరఫరా వ్యవస్థ మొత్తాన్ని సమగ్రంగా పరిశీలిస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులు ఈ మందులను కొనుగోలు చేసి, వినియోగించిన తీరుపైనా దృష్టి సారించారు. అక్రమ మార్గాల ద్వారా మందులు ప్రైవేట్ ఆస్పత్రులకు ఎలా చేరాయి? ఈ వ్యవహారంలో ప్రైవేట్ ఆస్పత్రుల నెట్‌వర్క్ లోని కొందరి ప్రమేయం ఏమైనా ఉందా? అనే అంశాలపై కూడా అధికారులు విచారణ జరుపుతున్నారు. స్కామ్‌స్టర్లు ఎలాంటి భయం లేకుండా ఇంతకాలం కార్యకలాపాలు సాగించడం, మార్కెట్‌లో ఉన్న ఔషధాల నాణ్యతపై జరుగుతున్న తనిఖీలు ఎంతవరకు విశ్వసనీయంగా ఉన్నాయనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. ఈ ఆందోళన కేవలం ప్రపంచంలో మూడవ స్థానంలో ఉన్న భారత దేశపు రూ. 4.72 లక్షల కోట్ల విలువైన ఔషధ పరిశ్రమపై అపవాదులు రావడం, అలాగే 2.74 లక్షల కోట్ల విలువైన ఔషధాల ఎగుమతులకు ముప్పు ఏర్పడడం వరకే పరిమితం కాదు. దీనికంటే ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, దేశం లోని ఆరోగ్య సంరక్షణ వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకం దెబ్బతినే పరిస్థితి ఏర్పడడం. ఇలాంటి మోసాలను, అక్రమ కార్యకలాపాలను బయటపెట్టి అరికట్టే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే. నేరాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించడంతోపాటు, భవిష్యత్తులో ఇలాంటి దందాలకు పాల్పడకుండా పటిష్టమైన నిరోధక చర్యలు తీసుకోక తప్పదు. అలా చేసినప్పుడే ప్రజల ఆరోగ్య వ్యవస్థపై కోల్పోతున్న నమ్మకాన్ని కాపాడటమే కాకుండా తిరిగి నెలకొల్పడం సాధ్యమవుతుంది. ఎందుకంటే ఆరోగ్య సంరక్షణ రంగం ప్రజలకు అత్యంత కీలకమైన రంగాల్లో ఒకటి.

## ఎన్నికల కమిషన్‌కు విశ్వసనీయత ఉందా?




గత 10 నెలల్లో 14 సార్లు, ఎన్నికల ప్రక్రియ అమలు విషయంలో, ఇసిఐఎన్ సాఫ్ట్‌వేర్‌లో మార్పులతోసహా, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు ప్రధాన ఎన్నికల కమిషనర్‌తో విభేదించారని 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' దర్యాప్తు వెలుగులోకి తెచ్చినప్పటికీ, అధికార బిజెపి దీనిని 'ఏకగ్రీవ నిర్ణయాలకు దారితీసే సంస్థాగత చర్చలలో ఒక సాధారణ భాగం' అని పేర్కొంటూ దాని తీవ్రతను తక్కువ చేసి చూపే ప్రయత్నం చేసింది. ఈ విషయమై ప్రతిపక్షాల ఆందోళనను రాజ్యాంగ సంస్థలపై దాడిగా అభివర్ణించి ప్రయత్నం చేస్తున్నారు. పైగా, ప్రత్యక్ష ఎన్నికల్లో గెలవలేనివారు, వరుసగా ఓటమికి గురవుతున్న వారు ఎన్నికల వ్యవస్థనే ప్రశ్నిస్తున్నారని అంటూ విమర్శలు చేస్తున్నారు. రాజ్యాంగంపై దాడిగా చిత్రీకరిస్తున్నారు. ఈ విషయమై పార్లమెంట్‌లోగాని, మీడియా సమావేశంలో గాని, మరే బహిరంగ వేదికలపై గాని చర్చించే సాహసం చేయలేని నేతలు అధికార పార్టీ నాయకులతో మీడియా సమావేశాలలో ప్రతిపక్షాలపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఒకే రోజు బిజెపి ముఖ్యమంత్రులు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, పలువురు కేంద్ర మంత్రులు దేశవ్యాప్తంగా ఈ విషయంలో ప్రతిపక్షాలను విమర్శిస్తూ ఒకే విధమైన ప్రకటనలు చేయడం గమనిస్తే అధికార పక్షం ఓ విధమైన ఆత్మరక్షణలో పడినట్లు స్పష్టం అవుతుంది. సిఇసి జ్ఞానేశ్ కుమార్‌పై దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న నిరసనలు, ఆందోళనల అణచివేతకు ప్రభుత్వం పాల్పడుతున్న నిరంకుశ వైఖరులను గమనిస్తుంటే కేంద్ర ప్రభుత్వం అసహనంగా వ్యవహరిస్తున్నట్లు వెల్లడి అవుతుంది.

# నేతల అబద్ధాల్ని బట్టబయలు చేస్తున్న 'గ్రోక్'!

దేశాన్ని చూస్తుంటే భయమేస్తోంది' అని అన్నారు నోబెల్ గ్రహీత అమర్త్యసేన్! దేశంలో కలిసి మెలసి జీవిస్తున్న హిందూ ముస్లింల మధ్య చీలికలు కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నా"యని అమర్త్యసేన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమయంలోనే ప్రశ్నించే గొంతులు అవసరమని, అయితే ప్రశ్నించే వారిని కేంద్ర ప్రభుత్వం జైల్లో వేస్తోంది. అనేక రకాల హింసలకు గురి చేస్తోంది. లేదా సనాతన ధర్మ పరిరక్షణ పేరుతో చంపేస్తూ ఉందని ఆయన అన్నారు. న హిందు బురాహై న ముసల్మాన్ బురాహ ఓ దోనోంకొ ఆపస్ మె లడారహా హై, ఓ సైతాన్ బురాహై (హిందువులు చెడ్డవారు కాదు, ముస్లింలూ చెడ్డవారు కాదు చెడ్డవారెవరంటే ఆ ఇద్దరికీ కొట్లాటలు పెట్టే సైతానులు చెడ్డవారు) జిస్ దిన్ గీతా ఔర్ ఖురాన్ కొ జాన్ జావొగే ఉస్ దిన్ దంగా కర్‌వానే వాలోంకో పహచాన్ జావొగే (భగవద్గీత, ఖురాన్‌లలో ఏ ముందో తెలుసుకున్న రోజు, ఈ అల్లర్లూ, దొమ్మీలు జరిపించే వారెవరో తెలుసుకుంటావు) ఇలా కవులు సమాజాన్ని హెచ్చరిస్తూనే ఉన్నారు. జాగృతం చేస్తూనే ఉన్నారు. సమాజం వాటిని స్వీకరించే స్థితిలో ఉండాలి కదా? ఒక కవిత బుల్లెట్‌ను ఆపలేదు. ఒక నవల బాంబును నిర్వీర్యం చేయలేదు. అయినా కూడా కవులూ, రచయితలు బలహీనులు కాదు. వారు గొంతెత్తి నిజాన్ని పాడతారు. అబద్ధాలకోరు ఎవరన్నది ఎలుగెత్తి ప్రపంచానికి చాటుతారు. ఉదాహరణకు పర్షియన్ కవి షేక్ సాదిషిరాజి ఏమన్నాడో చూడండి. సులభమైన మాటల్లో ప్రపంచ పరిస్థితిని చెప్పగలిగాడు. ఒక కవిత బుల్లెట్‌ను ఆపలేదు. ఒక నవల బాంబును నిర్వీర్యం చేయలేదు. అయినా కూడా కవులూ, రచయితలు బలహీనులు కాదు. వారు గొంతెత్తి నిజాన్ని పాడతారు. అబద్ధాలకోరు ఎవరన్నది ఎలుగెత్తి ప్రపంచానికి చాటుతారు. ఉదాహరణకు పర్షియన్ కవి షేక్ సాదిషిరాజి ఏమన్నాడో చూడండి. సులభమైన మాటల్లో ప్రపంచ పరిస్థితిని చెప్పగలిగాడు. "ఎంతో మంది మానవుల్ని చూశారు. వారికి, ఒంటిని కప్పుకోవడానికి సరిపోయిన గుడ్డలే లేవు. మరోవైపు రోడ్ల మీద అందంగా తిరుగాడే రంగు రంగుల ఖరీదైన గుడ్డల్నీ చూశాను. అందులో మరి మనుషులే లేరు!" అని! అలాగే, అలెగ్జాండ్రియా మహిళా తత్వవేత్త, ఖగోళ శాస్త్రవేత్త హైపాటియా అలెగ్జాండ్రియా (350 415 సిఇ) చెప్పిన విషయం గూర్చి ఆలోచించడానికి ఈ 21వ శతాబ్దంలో కూడా కొందరు భయపడుతున్నారు. ఆమె మాటల్లో ఎంత వాస్తవం ఉందో ఒక సారి ఆలోచించి చూడండి"సరదా కథల్ని సరదా కథల్లాగ ఉండనివ్వండి విశ్వాసాలను




విశ్వాసాలనే చెప్పండి అద్భుతాలను కవితా కల్పనలని చెప్పండి అంతేగాని, అంధ విశ్వాసాల్ని వాస్తవాలుగా, నిజాలుగా చెప్పడమంత నికృష్ట చేష్ట మరొకటి ఉండదు" కవులు, కళాకారులు, మేధావులు, జర్నలిస్టులు వరుసగా హత్యలకు గురైనందుకు నిరసనగా ఈ దేశంలో పదేళ్ల క్రితం 'అవార్డు వాపసీ' అనే ఒక కార్యక్రమం జరిగింది. అప్పుడు కూడా ఇదే ప్రభుత్వం అధికారంలో ఉంది. సత్యం కోసం సంఘర్షిస్తున్న ఇలాంటి వారి వెనక ఇప్పుడు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కూడా నిలబడింది. జిఆర్‌ఒకె గ్రోక్ రంగ ప్రవేశం చేసింది. జిఆర్‌ఒకె అనే ఇంగ్లీషు పదానికి అర్థం ఎవరైనా, ఏదైనా అంశాన్ని లోతుగా అవగతం చేసుకోవడం అని! ఈ పదాన్ని మొదట రాబర్ట్ ఎ హెన్లీన్ అనే రచయిత, 'అపరిచితుడు ఒక అపరిచిత దేశంలో (స్ట్రేన్‌జర్ ఇన్ ఎ స్ట్రేజ్ లాండ్) అనే తన సైన్స్ ఫిక్షన్ నవలలో వాడాడు. ఆ పదాన్నే తీసుకుని ఎలెన్ మస్క్ తన ఎక్స్ ఎఐ (ఎక్స్ ఎఐ) టూల్‌కు 'గ్రోక్' అని పేరు పెట్టుకున్నాడు. మన దేశంలో అబద్ధాలు ప్రచారం చేస్తూ, మత విద్వేషాలు రెచ్చగొడుతూ అధికారంలో కొనసాగుతున్న ఆర్‌ఎస్‌ఎస్‌బిజెపిల బండారాన్ని ఇప్పుడు ఆ గ్రోక్ బయటపెడుతోంది. గత పదకొండేళ్లలో ఎంతో మంది మేధావులు, రచయితులు, కవులూ, కళాకారులూ, రైతులు, మహిళలు, బాధ్యత గల పౌరులందరూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉన్నారు. ప్రభుత్వం అణచివేస్తూనే ఉంది. కొందరిని జైల్లో వేయించింది. మరి కొందరిని హత్యలు చేయించింది. ఇప్పుడు వీరందరి పక్షాన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ చాట్‌బాట్ రంగంలోకి దిగింది. బిజెపి పార్టీ, వారి పెద్ద పెద్ద నాయకుల అబద్ధాల్ని వికృత చేష్టల్ని గ్రోక్ బయటికి తీస్తోంది. శిక్షిద్దామంటే, ఇది మనిషి కాదు. ఏం చేయడం అని ప్రభుత్వ పెద్దలంతా తలలు పట్టుకున్నారు. నిజాలన్నీ ప్రజలకు తెలుస్తూ ఉంటే, ఇక తమ మాట చెల్లుబాటయేది ఎట్లా? అని బెంగ పెట్టుకుంటున్నారు. దీన్ని విదేశీయుల కుట్ర అని అన్నా అనగలరు. నాలుగు వేల ఐటి ఉద్యోగులతో ఐటి సెల్ రూపొందించి, రోజుకు లక్షల కొద్దీ తప్పుడు వార్తల్ని, తప్పుడు వీడియోల్ని ప్రపంచానికి అందిస్తున్న తెలివి గల ధనిక పార్టీ కదా? దేశంలోని ప్రధాన మీడియానంతా కొనేసి, వాస్తవాల్ని బయటికి రాకుండా ఎంత కట్టడి చేసినా ఇదేమిటి ఇలా జరిగింది? అని కుమిలిపోతున్నారు! ఇప్పుడు గ్రోక్ వారికి ఒక ఛాలెంజ్‌గా మారింది. ప్రతి విషయాన్ని వక్రీకరించి, అబద్ధపు కథనాలతో దేశ ప్రజల్ని ముఖ్యంగా యువతను తప్పుదారిన నడిపించే కార్యక్రమానికి అడ్డుకట్ట పడింది. గాంధీ, నెహ్రూ కుటుంబాలపై అల్లిన తప్పుడు కథనాలన్నీ పటాపంచలయ్యాయి. సావర్కర్, గోల్వాల్కర్‌ల నిజ స్వరూపం యువతకు చూపిస్తోంది. దేశస్వాతంత్ర్య పోరాటంలో ఏ మాత్రం పాల్గొనని ఆర్‌ఎస్‌ఎస్ బిజెపిలు చెప్పే కల్పిత కథలు, కుహనా దేశభక్తి జనం తెలుసుకోగలుగుతున్నారు. ఇన్నేళ్లుగా కొందరు కవులూ, రచయితలూ, వక్తలు, చరిత్రకారులు, స్వంత జర్నలిస్టులు మర్యాదగా, మెత్తగా చెపుతూ ఉంటే జనాల మెదడుకు ఎక్కడం లేదు. ఇప్పుడీ గ్రోక్ ఏం చేస్తుందీ అంటే తిడితే తిడుతుంది. అరిస్తే అరుస్తుంది. దెబ్బకు దెబ్బ అన్నట్లు సమాచారమందిస్తోంది. నిజాల్ని కుప్పబోస్తోంది. ఆవులిస్తే ప్రేవులు లెక్కబెట్టే రకం కాదిది. ఆవులించకున్నా, ఆపరేషన్ చేసి రుగ్మతల్ని బయపెట్టే రకం! ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో డ్రైవర్ లేకుండానే నడిచే కార్ల గురించి మనకు తెలుసు. సర్జన్ లేకుండానే ఎఐ పరికరం ఆపరేషన్లు చేస్తుందని విన్నాం. కాళ్లు బలహీనమై, నడవలేని స్థితిలో ఉన్న ఒక వృద్ధుడికి కాళ్లు బాగు చేసిన ఎఐ అతణ్ణి నడిపిస్తోందన్న వార్త కూడా చదివాం. మనిషి కేంద్రంగా సాధిస్తున్న విజయాల ముందు వైజ్ఞానిక ప్రగతి ముందు మతం కేంద్రంగా నడిచే దురహంకారుల పాలన ఎంత కాలం సాగగలదూ? తమలోని కుట్రల్ని, కుతంత్రాల్ని రాల్చేసుకుని మనుషుల్ని ప్రేమించి, గౌరవించే 'మనుషులు"గా మారక తప్పదు! ఒక వేళ ఈ గ్రోక్‌ను బ్యాన్‌చేసి నోరు మూయించి అధికారంలో ఉన్నవారు మరిన్ని అరాచకాలకు దిగితే ఎలా? అని బెంబేలు పడాల్సిన పనే లేదు. అప్పుడు సత్యాన్ని సత్యంగా నిక్కచ్చిగా చెప్పే

## 35 మందితోనే కథ ముగిసిందా?

# క్రమబద్ధీకరణలపై కొత్త ప్రశ్నలు

హైదరాబాద్ జోర్దార్ మెగా విభాగం

తెలంగాణ ఇంటర్ విద్యాశాఖలో కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణ వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. నకిలీ విద్యార్హతల ఆరోపణలపై 35 మంది జూనియర్ లెక్చరర్లపై చర్యలు తీసుకున్న నేపథ్యంలో.. ఇదే ప్రక్రియలో క్రమబద్ధీకరణ పొందిన మిగిలిన వారి విద్యార్హతలను కూడా పరిశీలిస్తారా? అన్న ప్రశ్నలు ఉద్యోగ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఒక్క 35 మందిని గుర్తించి చర్యలు తీసుకోవడంతోనే వ్యవహారం ముగిస్తే.. మిగిలిన క్రమబద్ధీకరణలపై ఉన్న అనుమానాలు ఎలా నివృత్తి అవుతాయన్న చర్చ మొదలైంది. 2014కు ముందు నుంచి కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న వేలాది మంది అధ్యాపకులను 2023లో క్రమబద్ధీకరించారు. ఈ ప్రక్రియలో వివిధ రాష్ట్రాల విశ్వవిద్యాలయాల నుంచి పొందిన పీజీ ధ్రువపత్రాలను కొందరు సమర్పించినట్లు తెలుస్తోంది. వాటి ప్రామాణికతపై అనుమానాలు రావడంతో సంబంధిత విశ్వవిద్యాలయాల నుంచి వివరాలు సేకరించిన అధికారులు.. కొన్ని ధ్రువపత్రాల విషయంలో అభ్యంతరాలు గుర్తించినట్లు సమాచారం. వివరణలు కోరిన అనంతరం సంతృప్తికరమైన సమాధానాలు రాకపోవడంతో 35 మందిపై చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇతర రాష్ట్రాల విద్యాసంస్థల నుంచి విద్యార్హతలు పొందిన వారందరి ధ్రువపత్రాలు ఇదే విధంగా పరిశీలించారా? క్రమబద్ధీకరణ సమయంలో సమర్పించిన పీజీ ధ్రువపత్రాలను సంబంధిత విశ్వవిద్యాలయాల నుంచి నేరుగా నిర్ధారించారా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. జనరల్ విభాగంలో క్రమబద్ధీకరణ పొందిన వారి విద్యార్హతలు, సర్వీస్ వివరాలు, ఉద్యోగ కాలంలో ఏర్పడిన విరామాలు తదితర అంశాలను కూడా పునఃపరిశీలించాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. మరోవైపు ఒకేషనల్ విభాగానికి చెందిన కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్య కూడా తెరపైకి వస్తోంది. ఏళ్ల తరబడి సేవలందించినప్పటికీ సాంక్షన్ పోస్టులు లేవన్న కారణంతో కొందరు క్రమబద్ధీకరణకు దూరమయ్యారని ఉద్యోగ వర్గాలు చెబుతున్నాయి. సుమారు 26 ఏళ్ల సేవ చేసిన వారికి అవకాశం దక్కకపోవడం, అర్హతల విషయంలో వివాదాలు ఉన్నవారికి ప్రయోజనం దక్కిందన్న ఆరోపణలు రావడం పట్ల వారు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. సుమారు 411 మంది ఒకేషనల్ కాంట్రాక్ట్ అధ్యాపకుల అంశాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. క్రమబద్ధీకరణ సమయంలో ధ్రువపత్రాల పరిశీలన జరిగిన తీరు కూడా ఇప్పుడు కీలకంగా మారింది. అభ్యర్థులు




సమర్పించిన ధ్రువపత్రాలను పరిశీలించిన అధికారులు ఎవరు? వాటి ప్రామాణికతను నిర్ధారించేందుకు ఎలాంటి విధానాన్ని అనుసరించారు? అనుమానాస్పద ధ్రువపత్రాలు అప్పట్లోనే గుర్తించలేకపోవడానికి కారణమేంటి? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది. క్రమబద్ధీకరణ ప్రక్రియలో ఏమైనా లోపాలు జరిగాయా అనే అంశంపైనా స్పష్టత అవసరమని ఉద్యోగ వర్గాలు పేర్కొంటున్నాయి. దే సమయంలో ఇంటర్ విద్యాశాఖలోని కొన్ని పదోన్నతులపైనా విద్యార్హతలకు సంబంధించిన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇతర రాష్ట్రాల విద్యార్హతల ఆధారంగా సుమారు 55 మంది లైబ్రేరియన్లు పదోన్నతులు పొందారన్న ఆరోపణలు ఉండగా.. నాన్-టీచింగ్ సిబ్బంది పదోన్నతుల్లోనూ సుమారు 86 మంది ఇతర రాష్ట్రాల మెమోలను ఉపయోగించారన్న విమర్శలు ఉన్నాయి. ఈ ఆరోపణల్లో వాస్తవం ఎంత అన్నది సంబంధిత విశ్వవిద్యాలయాల నుంచి ధ్రువపత్రాల నిర్ధారణ, శాఖ రికార్డుల పరిశీలన ద్వారానే తేలాల్సి ఉంది. ఇంటర్ విద్యాశాఖకే పరిమితం కాకుండా డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల్లో జరిగిన క్రమబద్ధీకరణలు, పదోన్నతుల పైనా సమగ్ర పరిశీలన జరపాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఒకే విధమైన నిబంధనలు అందరికీ వర్తించాయా? అర్హత ఉన్నవారికి న్యాయం జరిగిందా? ఎక్కడైనా అనర్హులకు ప్రయోజనం కలిగిందా? అనే అంశాలపై పూర్తి స్థాయి విచారణ అవసరమని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. ఇప్పటికే 35 మందిపై చర్యలు తీసుకున్న నేపథ్యంలో.. అదే క్రమబద్ధీకరణ ప్రక్రియలో ప్రయోజనం పొందిన మిగిలిన ఉద్యోగుల అర్హతలను ప్రభుత్వం పరిశీలిస్తుందా? అప్పటి ధ్రువపత్రాల పరిశీలనలో బాధ్యత వహించిన అధికారుల పాత్రపైనా విచారణ జరుగుతుందా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆరోపణలు నిజమో కాదో అధికారికంగా తేల్చేందుకు సమగ్ర విచారణ, ధ్రువపత్రాల పునఃపరిశీలన చేపడితేనే అర్హులకు న్యాయం జరిగి క్రమబద్ధీకరణ ప్రక్రియపై నెలకొన్న అనుమానాలకు తెరపడే అవకాశం ఉంది.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
బుధవారం,
అక్టోబర్ 07 2026



# ఆర్టీసీ కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



■ వొడితల ప్రణవ్

**హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఈ నెల 9న జరగనున్న ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికల్లో ఐక్య కూటమి అభ్యర్థులకు మద్దతుగా హుజురాబాద్‌లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోలేదని ప్రణవ్ విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్మికులకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు.
ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశం ప్రభుత్వం దృష్టిలో ఉందని, గత పదేళ్లలో పరిష్కారం కాని సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించే దిశగా ముందుకు సాగుతోందని చెప్పారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఐక్య కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కార్మికులను కోరారు.ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం,సంక్షేమంపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై అధికారికంగా కూడా హామీలు ప్రకటించబడ్డాయి. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్‌రావు, కౌన్సిలర్లు,ఐక్య కూటమి నాయకులు,ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కాలేజీ అధ్యాపకుడి సస్పెన్షన్

■ మళ్ళీ విధుల్లోకి తీసుకునేందుకు ఏర్పాట్లు పూర్తి....
■ సస్పెన్షన్ ఆర్డర్ ఉల్లంఘనలు....


OFFICE OF THE REGISTRAR
KAKATIYA UNIVERSITY
Vidyaranyapuri, WARANGAL – 506 009
Telangana, INDIA

No. 969 /A2/KU/2026 Date: 01.10.2026

ORDERS

Sub: Establishment – Temporary Teachers – Dr. M. Shankaraiah, Assistant Professor (Contract) in Telugu, UASC, Subedari – Drawing of Part-time/Contract remuneration while simultaneously availing Post-Doctoral Fellowship (PDF) during 2011-2013 - Instructions issued for refund of entire PDF amount - Remittance of partial amount and failure to refund of balance amount - Continued non-compliance with the official instructions and violation of UGC guidelines - Placing of services of Dr.M.Shankaraiah under suspension, with immediate effect - Orders - Issued.

Ref: (1) Representations received from certain associations and students.
(2) KU Orders No.585/A2/KU/2025/COMT-435, dt. 12/08/2025.
(3) Report of the Committee dated 08/09/2025.
(4) KU Lr.No.1019/A2/KU/2025, dated 10/12/2025.
(5) Representation dated 17/12/2025 of Dr.M.Shankaraiah.
(6) KU Lr.296/A2/KU/2026, dated 13/03/2026.
(7) Representation dated 13/04/2026 of Dr.M.Shankaraiah.
(8) KU Show Cause Notice No.423/A2/KU/2026, dated 28/04/2026.
(9) Representation dated 01/05/2026 of Dr.M.Shankaraiah.
(10) UGC Lr.F.No.31-1/2026(SA-II), dated 08/07/2026.
(11) KU Final SC No.848/A2/KU/2026, dated 03/09/2026.
(12) Representation dated 10/09/2026 of Dr.M.Shankaraiah.

-o0o-

In pursuant to the complaint alleging simultaneous receipt of Part-time/Contract remuneration while availing Post-Doctoral Fellowship (PDF) during 2011-2013 and after considering the report of the Enquiry Committee, Dr.M.Shankaraiah, Assistant Professor (Contract) in Telugu, Kakatiya University, University Arts & Science College, Subedari was instructed to refund the entire PDF amount of Rs.6,89,400/- (Rupees Six Lakh Eighty Nine Thousand Four Hundred Only) within one (01) month to the Coordinating Officer, UGC Unit, KU for onward remittance to the UGC, New Delhi.

However, later his request for reduction of the payable PDF amount and his subsequent request for permission to remit the amount part-time/contract remuneration amount in instalments within a reasonable time was not considered.

Subsequently, in response to the Show Cuase Notice, Dr.M.Shankaraiah has remitted only partial amount of Rs.2,00,000/- (Rupees Two Lakh Only) to the Coordinating Officer, UGC Unit, KU and once again sought permission to pay the balance amount in 10 (ten) instalments. In view of his failure to comply with the specific instructions for refund of entire PDF amount, a Final Show Cause Notice was issued to him, calling upon him to submit his explanation as to why disciplinary action, including suspension from service, should not be initiated for his gross violation of UGC rules and breaching of agreement for contract service and continued non-compliance to the official instructions.

Cont.P.No.2

**జోర్దార్ వరంగల్ ప్రతినిధి:** కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కార్యాలయం, యూనివర్సిటీ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల, సుబేదారిలోని తెలుగు విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)గా పనిచేస్తున్న డా. ఎం. శంకరయ్యను వెంటనే అమలులోకి వచ్చేలా సస్పెండ్ చేస్తూ విశ్వవిద్యాలయం ఉత్తర్వులు (నం. 969/2/ఖఖ/2026) జారీ చేసింది.

**సస్పెండ్ ఎందుకు?..**
2011–2013 సంవత్సరాల మధ్య కాలంలో డా. శంకరయ్య, పోస్ట్–డాక్టోరల్ ఫెలోషిప్ పొందుతూనే, అదే సమయంలో పార్ట్ టైమ్/కాంట్రాక్ట్ బోధన రెమ్యునరేషన్ కూడా తీసుకున్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలపై విచారణ కమిటీ నివేదికను పరిశీలించిన తర్వాత, యూజీసీ నిబంధనల ఉల్లంఘనగా గుర్తించి, అప్పటికే తీసుకున్న మొత్తం ఫెలోషిప్ నిధులను (రూ. 6,89,400/–) యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కు తిరిగి చెల్లించాలని విశ్వవిద్యాలయం ఆదేశించింది.

**యూజీసీని తప్పు దారి పట్టించిన అధ్యాపకుడు....**
అధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు, డా. శంకరయ్య ?2,00,000 మాత్రమే పాక్షికంగా చెల్లించారు. మిగిలిన బకాయి మొత్తాన్ని 10 వాయిదాలలో చెల్లించేందుకు అనుమతించాలని ఆయన అభ్యర్థించారు. అయితే, పది నెలలుగా సంపూర్ణ మొత్తాన్ని చెల్లించడంలో ఆయన విఫలమవడం, అధికారిక ఆదేశాలను పదేపదే ఉల్లంఘించడం, ఒప్పంద నిబంధనలను భంగం చేయడం వంటి కారణాల వల్ల ఆయన సేవలను కొనసాగించడం సరికాదని విశ్వవిద్యాలయం భావించింది.
ఈ నేపథ్యంలో, యూజీసీ నిబంధనల ఉల్లంఘన మరియు అధికారుల ఆదేశాలను పట్టించుకోకపోవడం వంటి తీవ్ర అంశాలపై డా. ఎం. శంకరయ్యను వెంటనే సస్పెండ్ చేస్తూ, ఆర్ట్స్ కాలేజీ సుబేదారి ప్రిన్సిపాల్తో ఆయన చేసిన కాంట్రాక్ట్ బాండ్ను నిలిపివేస్తూ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం పీడీఎఫ్ నిధులను తిరిగి చెల్లించి, పీడీఎఫ్ ఉపసంహరణ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఈ సస్పెన్షన్ కొనసాగుతుందని ప్రకటనలో పేర్కొన్నారు.




ఈ ఉత్తర్వుల ప్రతులను యూజీసీ కార్యదర్శి (న్యూఢిల్లీ), ప్రిన్సిపాల్ (ఆర్ట్స్ కాలేజీ సుబేదారి), యూజీసీ కోఆర్డినేటింగ్ అధికారి తదితరులకు పంపించినట్లు విశ్వవిద్యాలయం వెలువరించిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**సస్పెన్షన్ ఆర్డర్ ఉల్లంఘనలు....**
యూజీసీని తప్పు దారి పట్టించి తీసుకున్న ఫెలోషిప్ డబ్బులను తిరిగి చెల్లిస్తే సస్పెన్షన్ ఎత్తివేస్తామనే లోపాయికారి ఒప్పందాన్ని కొందరు అధికారులు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. పీడీఎఫ్ ఉపసంహరణ ప్రక్రియ పూర్తి అయ్యే వరకు సస్పెన్షన్ ఎత్తివేయబడదని రిజిస్ట్రార్ ఉత్తర్వుల్లో ఉన్నప్పటికీ సస్పెన్షన్ ను ఎత్తివేసి ఉద్యోగంలోకి తీసుకునే విధంగా కొందరు ప్రయత్నాలు చేస్తున్నట్లు యూనివర్సిటీలో చర్చ జరుగుతుంది. సస్పెన్షన్ ఉత్తర్వుల ప్రకారం పీడీఎఫ్ ఉపసంహరణ ప్రక్రియ పూర్తవ్వాలి. దీని కొరకు తీసుకున్న చర్యలను యూజీసీ, ఢిల్లీ అధికారులకు యూనీవర్సిటీ రిజిస్ట్రార్ పంపాల్సి ఉంది. ఆ తర్వాత యూజీసీ తీసుకొనే నిర్ణయం మేరకు కేయూ అధికారులు పని చేయాల్సి ఉంది. తీసుకున్న చర్యలను యూజీసీ కు ప.పాలని యూజీసీ రిమైండర్లను పంపినా కూడా కేయూ అధికారులు మాత్రం అవినీతి పరులను ప్రోత్సహిస్తూ కేయూ ను అవినీతికి అడ్డాగా మారుస్తున్నారని విమర్శలు విద్యార్థ సంఘాలు చేస్తున్నాయి. యూజీసీ తీసుకునే చర్యలు వరకు చూడకుండా సస్పెన్షన్ ఎత్తివేయడం నిబంధనల ఉల్లంఘనల కిందకు వస్తుందని దీనిపై యూజీసీ కు, రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖా ప్రిన్సిపాల్ సెక్రెటరీ కి విద్యార్థి సంఘాలు పిర్యాదు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

# జిల్లా సంక్షేమ కార్యాలయంలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి పెత్తనమా?

■ అధికారులు, సిబ్బంది ఉండగానే పోషణ్ అభియాన్ బ్లాక్ కో-ఆర్డినేటర్‌కు జిల్లా కార్యాలయంలో విధులు?
■ రామగుండం ఐసీడీఎస్‌లో జీతం.. జిల్లా కార్యాలయంలో పని అంటూ ఆరోపణలు
■ అంగన్వాడి నియామకాల్లోనూ జోక్యం చేసుకుంటున్నారంటూ ఫిర్యాదులు

**(పెద్దపల్లిజోర్దార్ నిఘా బృందం)**జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో అధికారులు, రెగ్యులర్ సిబ్బంది అందుబాటులో ఉన్నప్పటికీ ఓ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగితో కీలకమైన కార్యాలయ పనులు చేయిస్తున్నారనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. పోషణ్ అభియాన్ బ్లాక్ కో–ఆర్డినేటర్‌గా పనిచేస్తున్న హసీబ్ జిల్లా కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.
జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సూపరింటెండెంట్, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ వంటి సిబ్బంది ఉండగానే బ్లాక్ స్థాయి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగికి జిల్లా కార్యాలయంలో ఎలాంటి అధికారిక బాధ్యతలు అప్పగించారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆయన అసలు విధులు రామగుండం ఐసీడీఎస్ పరిధిలో ఉన్నప్పుడు జిల్లా కార్యాలయంలో విధులు నిర్వహించేందుకు ఎవరి అనుమతి ఉందనే అంశంపై స్పష్టత అవసరమని పలువురు కోరుతున్నారు.

**రామగుండంలో విధులు ఎవరు నిర్వహిస్తున్నారు?**
హసీబ్ రామగుండం ఐసీడీఎస్ పరిధిలో జీతం పొందుతూ జిల్లా కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అదే నిజమైతే ఆయన స్థానికంగా నిర్వహించాల్సిన బాధ్యతలను ఎవరు నిర్వర్తిస్తున్నారు? జిల్లా కార్యాలయంలో ఆయనకు కేటాయించిన అధికారిక విధులు ఏమిటి? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**అంగన్వాడి నియామకాల్లోనూ పాత్రపై ప్రశ్నలు**
అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి అయినప్పటికీ అంగన్‌వాడీ కార్యకర్తల నియామక ప్రక్రియలోనూ హసీబ్ కీలకంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నియామక ప్రక్రియలో ఆయనకు అధికారికంగా ఏమైనా బాధ్యతలు అప్పగించారా? లేక నిబంధనలకు విరుద్ధంగా జోక్యం చేసుకుంటున్నారా? అనే అంశంపై సమగ్ర విచారణ జరపాలని అభ్యర్థనలు వస్తున్నాయి.

**గతంలోనూ ఆరోపణలు వచ్చినట్లు ప్రచారం**
గతంలో మంథని ఐసీడీఎస్ కార్యాలయంలో ఆయనపై పలు ఆరోపణలు వచ్చినప్పటికీ, ప్రస్తుతం జిల్లా కార్యాలయంలో ఎలాంటి బాధ్యతలతో పనిచేస్తున్నారనే దానిపై కూడా స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని పలువురు అంటున్నారు.
అధికారులు, రెగ్యులర్ సిబ్బంది అందుబాటులో ఉన్న సమయంలో ఒక అవుట్‌సోర్సింగ్ ఉద్యోగికి జిల్లా కార్యాలయంలో విధులు అప్పగించడంపై ఉన్నతాధికారులు వివరణ ఇవ్వాలని, ఆయన విధులు, హాజరు, జీతం, డ్యూటీ కేటాయింపు, అంగన్‌వాడీ నియామకాల్లో పాత్ర తదితర అంశాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరుతున్నారు.

# డాక్టర్ నాగుల సత్యం గౌడ్‌కు భారత్ గౌరవ్ పురస్కారం



**హుజూరాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**హుజూరాబాద్‌కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ప్రజాకవి, మానవ విలువల పరిరక్షణ ట్రస్ట్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ నాగుల సత్యం గౌడ్‌కు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. ఆయన సామాజిక, ఆధ్యాత్మిక సేవలను గుర్తించిన 'వండర్ ఇండియా రికార్డ్స్' సంస్థ తమ అధికారిక రికార్డుల పుస్తకంలో చోటు కల్పించడంతో పాటు 'భారత్ గౌరవ్' పురస్కారంతో సత్కరించింది.హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో గాంధీ జయంతి, దసరా సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా సత్యం గౌడ్‌కు పురస్కారం, ప్రశంసాపత్రం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు ఆయన రచనలు, ఉపన్యాసాల ద్వారా మానవీయ విలువలు, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని ప్రశంసించారు.సత్యం గౌడ్ మాట్లాడుతూ సమాజ వికాసానికి అహింసా మార్గమే ప్రధానమని, ప్రతి ఒక్కరూ స్వార్థాన్ని వీడి లోకకల్యాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలతో దేశ పురోగతికి కృషి చేయాలని సూచించారు.
కార్యక్రమంలో పలువురు రచయితలు, కళాకారులు, సామాజికవేత్తలు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి




**చిట్యాల,జోర్దార్ ప్రతినిది:**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలో ఈ నెల 9న భూపాలపల్లిలోని పుష్ప గార్డెన్స్‌లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్ కోరారు. చిట్యాలలో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు 300 కంపెనీల ప్రతినిధులు పాల్గొనే ఈ జాబ్ మేళాలో ప్రత్యక్ష ఇంటర్వ్యూల ద్వారా అర్హులైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలగొండ చిరంజీవి, బొమ్మ కిరణ్, తీగల నాగరాజు, కంచు శ్రీకాంత్, గోల్కొండ నాగరాజు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# చేతిలో హెల్త్ కార్డు.. చికిత్స మాత్రం సున్నా

■ మెడికల్ రీయింబర్స్‌మెంట్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగులు, పెన్షనర్ల డిమాండ్

**కరీంనగర్,(జోర్దార్ ప్రతినిధి)**తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు నగదు రహిత వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో అమలు చేస్తున్న నూతన ఆరోగ్య పథకంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. చేతిలో హెల్త్ కార్డు ఉన్నప్పటికీ, ఆసుపత్రులకు వెళ్లిన సమయంలో పథకం వర్తించదని, ముందుగా డబ్బు చెల్లించాల్సి ఉంటుందని చెప్పడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఉద్యోగులు, పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అత్యవసర పరిస్థితుల్లో చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్లినప్పుడు కార్డు ఉన్నా నగదు చెల్లించాల్సి వస్తే, పథకం ఉద్దేశమేంటని వారు ప్రశ్నిస్తున్నారు. చందా మాత్రం ఉద్యోగులు, పెన్షనర్ల జీతాలు, పెన్షన్ల నుంచి నెలనెలా మినహాయిస్తూ.. అవసరమైన సమయంలో వైద్య సేవలు అందకపోవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొంటున్నారు.ముఖ్యంగా వృద్ధాప్యంలో ఉన్న పెన్షనర్లు, దీర్ఘకాలిక అనారోగ్యాలతో బాధపడుతున్న వారు తరచూ వైద్య సేవలు పొందాల్సి ఉంటుంది. ఇలాంటి సమయంలో ఆసుపత్రి అంగీకారం, సాంకేతిక సమస్యలు, అనుమతుల పేరుతో చికిత్స ఆలస్యం కావడం లేదా ముందస్తుగా బిల్లులు చెల్లించాల్సి రావడం కుటుంబాలపై ఆర్థిక భారం మోపుతోందని చెబుతున్నారు.ఈ నేపథ్యంలో నూతన ఆరోగ్య



పథకంలో ఉన్న లోపాలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉద్యోగులు, పెన్షనర్లు కోరుతున్నారు. ఆసుపత్రులు హెల్త్ కార్డులను తప్పనిసరిగా అంగీకరించేలా చర్యలు తీసుకోవడంతో పాటు అత్యవసర చికిత్సను నిరాకరించకుండా పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.
పథకం సమర్థవంతంగా అమలయ్యే వరకు గతంలో ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ విధానాన్ని పునరుద్ధరించాలని వారు కోరుతున్నారు. ఇప్పటికే చందాలు చెల్లించిన ఉద్యోగులు, పెన్షనర్లు నష్టపోకుండా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి, వైద్య ఖర్చుల భారం కుటుంబాలపై పడకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఓటు చోరీకి వ్యతిరేకంగా ఇండియా కూటమి భారీ ర్యాలీ

**కరీంనగర్,(జోర్దార్ ప్రతినిధి)**ప్రజాస్వామ్యంలో ఓటు ప్రతి పౌరుడి హక్కు అని, ఆ హక్కును బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందని ఆరోపిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు ఇండియా కూటమి ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్‌లో భారీ ర్యాలీ, నిరసన చేపట్టారు. ఇందిరా చౌక్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఓటు చోరీ అంశంలో సీఈసీ జ్ఞానేష్ కుమార్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ బీజేపీకి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని విమర్శించారు. సీఈసీపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, జిల్లా




గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నగర అధ్యక్షుడు అంజన్ కుమార్, హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, ఇండియా కూటమి, సీపీఐ, సీపీఎం నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్లమల ఘాట్ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం




■ ఇద్దరు మృతి.. పలువురికి గాయాలు

**జోగులాంబ గద్వాల్,జోర్దార్ ప్రతినిధి:**నల్లమల ఘాట్ రోడ్డులో మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కర్నూలు నుంచి కాకినాడ వెళ్తున్న ఆర్టీసీ బస్సు, గుంటూరు నుంచి గద్వాల జిల్లా ఇటిక్యాల మండలానికి వస్తున్న బొలెరో వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, పలువురికి గాయాలయ్యాయి.మృతులను ఇటిక్యాల మండలం ఎక్కసుపురం గ్రామానికి చెందిన దేవేందర్, మల్దకల్ మండలం తాటికుంటకు చెందిన నితిన్‌గా గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

RNI NO.TGTEL/25/A5224

జోర్దార్

JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక

అవినీతి అంతం - మా పంతం

# రాజకీయాలకు అతీతంగా ఆత్మీయ పలకరింపు..

## తోట చంద్రయ్యకు పుట్ట మధుకర్ పరామర్శ



**రామగిరి జోర్దార్ ప్రతినిధి:** రాజకీయాలకు అతీతంగా మానవ సంబంధాలకు విలువనిస్తూ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ వ్యవహరించారు. రామగిరి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, పెద్దపల్లి జిల్లా స్థాయి పదవిలో ఉన్న తోట చంద్రయ్య హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న పుట్ట మధుకర్ ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. చంద్రయ్య ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్న పుట్ట మధుకర్.. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ప్రస్తుతం అందుతున్న వైద్య సేవలు, చికిత్సకు సంబంధించిన వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. చంద్రయ్యకు అవసరమైన మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.

**రాజకీయ భేదాలు పక్కనపెట్టి.. ఆత్మీయతకు ప్రాధాన్యం**

చంద్రయ్య కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతుండగా, పుట్ట మధుకర్ రాజకీయంగా భిన్నపక్షంలో ఉన్నారు. అయినప్పటికీ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చంద్రయ్యను స్వయంగా వెళ్లి పరామర్శించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ వ్యక్తిగత సంబంధాలు, ఆపద సమయంలో పరస్పర మద్దతు కొనసాగించాలనే భావనకు ఈ పరామర్శ నిదర్శనంగా నిలిచింది.

చంద్రయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడిన పుట్ట మధుకర్.. ఆయనకు అందుతున్న చికిత్సపై వివరాలు తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పినట్లు తెలిసింది.

అవసరమైన వైద్య సహాయం విషయంలో తన వంతు సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.

**త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష**

తోట చంద్రయ్య త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాజీవితంలోకి రావాలని పుట్ట మధుకర్ ఆకాంక్షించారు.

ఆయన ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా పుట్ట మధుకర్ చూపిన ఆత్మీయత, పరామర్శకు చంద్రయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎండ తీవ్రతకు ఆదివారంపేట్ వాసి మృతి



**రామగిరి జోర్దార్ ప్రతినిధి:** ఎండ తీవ్రతకు ఓ వ్యక్తి అస్వస్థతకు గురై మృతి చెందిన విషాద ఘటన రామగిరి మండలం ఆదివారంపేట్‌లో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం. ఆదివారంపేట్‌కు చెందిన కన్నూరి మైసయ్య (పోసయ్య కుమారుడు) పెన్షన్ డబ్బుల కోసం బయటకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో మంథని ప్రధాన రహదారిపై ఆదివారంపేట్ బస్ స్టాప్ లద్నాపూర్ సమీపంలో ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యాడు. ఎండ తీవ్రత కారణంగా రక్తం కక్కి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మైసయ్యకు ముగ్గురు కుమారైలు ఉన్నారు. సమాచారం అందుకున్న రామగిరి పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం సమీపంలోని అంబులెన్స్‌లో మృతదేహాన్ని తరలించారు. మైసయ్య మృతికి గల పూర్తి కారణాలు, ఇతర వివరాలు తెలియాల్సి ఉంది.

# లద్నాపూర్ నిర్వాసితులకు ఎక్స్‌గ్రేషియా



■ 283 కుటుంబాలకు పరిహారం మంజూరు

**రామగిరి, జోర్దార్ ప్రతినిధి:** సింగరేణి కోసం భూములు, ఇళ్లను త్యాగం చేసిన లద్నాపూర్ గ్రామానికి చెందిన 283 నిర్వాసిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా మంజూరైంది. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో పరిహారం లభించిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా గోదారంగనాయక స్వామి ఆలయం వద్ద మంత్రి చిత్రపటానికి గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. సర్పంచ్ వనం రామచంద్రరావు అధ్యక్షతన, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తొగరి చంద్రయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ.. 1986-88లో సింగరేణి కోసం భూములు, ఇళ్లను అప్పగించినా నిర్వాసితులకు తగిన న్యాయం జరగలేదన్నారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, ప్లాట్ల సమస్యలపై మంత్రి శ్రీధర్ బాబును పలుమార్లు కలిసి వినతులు అందించామని తెలిపారు. మదన పోశమ్మ ఆలయం వద్ద ఇచ్చిన హామీ మేరకు 283 కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా మంజూరైందన్నారు. పరిహారం మంజూరుతో నిర్వాసిత కుటుంబాల్లో హర్షం వ్యక్తమైంది.ဂ

కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఆర్అండ్ఆర్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మల్లమ్మకుంట పరిహారంపై

## రైతులు అప్రమత్తంగా ఉండాలి



**జోగులాంబ గద్వాల్,(జోర్దార్ ప్రతినిధి)** మల్లమ్మకుంట రిజర్వాయర్ నష్టపరిహారం విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లోకే పరిహారం నేరుగా జమ అవుతుందని తెలిపారు. ఎక్కువ పరిహారం ఇప్పిస్తామని చెప్పే దళారులు, మధ్యవర్తులను నమ్మి డబ్బులు ఇవ్వొద్దని హెచ్చరించారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే ఆధారాలతో పోలీసులకు ఫిర్యాదు చేయాలని, అక్రమ వసూళ్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# అర్హులైన పట్టభద్రులు

## ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి



**జోగులాంబ గద్వాల్,(జోర్దార్ ప్రతినిధి):** మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని బీజేపీ నాయకులు సూచించారు. డిగ్రీ పూర్తి చేసిన వారు ఫారం--18 ద్వారా పేరును నమోదు చేసుకోవాలని, గత జాబితాలో పేరు ఉన్నవారు కూడా ప్రస్తుత ప్రక్రియలో మళ్లీ నమోదు చేసుకోవాలని తెలిపారు. ఓటరు నమోదుకు విద్యార్హత ధ్రువపత్రాలు, అవసరమైన గుర్తింపు పత్రాలు సమర్పించాలని సూచించారు.

# వన్యప్రాణుల వేటగాడు అరెస్ట్



**ఆదిలాబాద్,(జోర్దార్ ప్రతినిధి):** వన్యప్రాణులను వేటాడి మాంసం, కొమ్ములు విక్రయిస్తున్న ఆదిలాబాద్ పంజేషా ప్రాంతానికి చెందిన ప్లంబర్ షోయబ్ అఫ్జల్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. అతడి ఇంట్లో సోదాలు నిర్వహించగా డబుల్ బ్యారెల్ తుపాకీ, కత్తులు, ఉలి, జింక కొమ్ములు, ఆరు జింకల కపాలాలు, వేట సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. గతేడాది కేసు నమోదైనప్పటి నుంచి పరారీలో ఉన్న నిందితుడు హైదరాబాద్, మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో తిరిగినట్లు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన కొందరితో కలిసి మహారాష్ట్ర అటవీ ప్రాంతంలో జింకలను వేటాడి మాంసం విక్రయించినట్లు విచారణలో అంగీకరించాడన్నారు. ఆయన వద్ద నుంచి ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

# బ్యాంకు అధికారుల పేరుతో సైబర్ మోసం



**ఆదిలాబాద్,(జోర్దార్ ప్రతినిధి)** బ్యాంకు అధికారులమంటూ ఫోన్ చేసి క్రెడిట్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు సేకరించి నగదు కాజేస్తున్న మహారాష్ట్ర పూణేకు చెందిన చైతన్య ప్రమోద్ కుటిని అరెస్టు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. మంగళవారం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. బ్రాహ్మణవాడకు చెందిన ప్రఫుల్ పాటిల్‌కు క్రెడిట్ కార్డు యాక్టివేషన్ పేరుతో ఫోన్ చేసి ఓటీపీ తెలుసుకుని రూ.73,279 కాజేశాడని తెలిపారు. సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించి మహారాష్ట్రలో అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. గతంలో యాక్సిస్ బ్యాంకులో పని చేసిన అనుభవంతో కస్టమర్ల వివరాలు సేకరించి తెలంగాణ, మహారాష్ట్ర, గోవా రాష్ట్రాల్లో సుమారు 150 మంది నుంచి రూ.95.33 లక్షలు కాజేసినట్లు ఎన్సీఆర్పీలో ఫిర్యాదులు నమోదయ్యాయని వెల్లడించారు. నిందితుడి నుంచి కారు, ఐఫోన్, ఇతర మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు.

# మార్కెట్ కమిటీ అభివృద్ధికి

## రూ.2.62 కోట్లు మంజూరు



**వికారాబాద్,(జోర్దార్ పేపర్ ప్రతినిధి):** వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి రూ.2.62 కోట్లు మంజూరు చేయించిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజు, వైస్ చైర్మన్ మల్లేశం, పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రైతుల సంక్షేమం, మార్కెట్ కమిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించినందుకు చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజలకు-ప్రభుత్వానికి

## వారధిగా మీడియా పనిచేయాలి



■ హసన్‌పర్తి మీడియా పాయింట్ నూతన కమిటీకి గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అభినందనలు

**హసన్‌పర్తి,(జోర్దార్ ప్రతినిధి)** గ్రేటర్ వరంగల్ పరిధిలోని హసన్‌పర్తి మండల మీడియా పాయింట్ నూతన కమిటీ సభ్యులు మంగళవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పాలకవర్గాన్ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన కమిటీ జాబితాను అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులకు పూల బొకేలు అందజేసి శాలువాలతో సత్కరించారు.

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య మాట్లాడుతూ హసన్‌పర్తి మీడియా పాయింట్‌ను ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా తీర్చిదిద్దాలని సూచించారు. పత్రికా విలువలను కాపాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయాలని కోరారు. మారుతున్న సాంకేతికత, ఆధునిక పోకడలకు అనుగుణంగా రిపోర్టర్లు తమను తాము మార్చుకోవాలని సూచించారు. మీడియా పాయింట్ నిర్వహణకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మీడియా పాయింట్ అధ్యక్షుడు ఎలక రాజు సదానందం, ప్రధాన కార్యదర్శి గరిగే శ్రీనివాస్‌దేవ్ లను ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొల్ల అమర్, సంపేట సుధాకర్, బోడిగే శ్రీను, పాషా, గోకారపు శ్యామ్, కందుకూరి సంజీవ్, దాడి భిక్షపతి, అనిల్ కాందరి, రామంచ మధుకర్, ఎండీ వాజిద్ , వెలుగు బాబు, తంగేళ్లపల్లి సాంబమూర్తి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును కాపాడుకోవడం

## ప్రతి పౌరుడి బాధ్యత



**హసన్‌పర్తి,(జోర్దార్ ప్రతినిధి)** ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని జిల్లా కాంగ్రెస్ నాయకుడు వీసం సురేందర్ రెడ్డి అన్నారు. హసన్‌పర్తి హైస్కూల్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. సమగ్ర ఓటర్ సర్వే, మ్యాపింగ్, ఓటరు జాబితాలో మార్పుల్లో తప్పులు ఉన్నవారు ఈ నెల 7వ తేదీలోగా బీఎల్‌ఓలను సంప్రదించి సరిచేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు పౌరుల ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు.

కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్త గరిగ రాజు, సూపర్‌వైజర్లు మేకల రమేష్, కాం దారి రాజు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

# పిచ్చికుక్క దాడి..

## ముగ్గురికి తీవ్ర గాయాలు



**జోగులాంబ గద్వాల్,(జోర్దార్ ప్రతినిధి):** మానవపాడు క్రాస్ వద్ద జాతీయ రహదారి పక్కన బస్సు కోసం వేచి ఉన్న ప్రయాణికులపై పిచ్చికుక్క దాడి చేసింది. ఈ ఘటనలో చిన్నపాడుకు చెందిన రవి, మానవపాడుకు చెందిన పరమేశ్, కొర్విపాడుకు చెందిన రోహిత్ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను మానవపాడు ఆసుపత్రికి తరలించగా, ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. పిచ్చికుక్కల సంచారాన్ని అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

## మహోన్నత వ్యక్తిత్వం

కాలచక్రభ్రమణంలో
సాగే జీవనయానం
తుదకు యెటు చేర్చునో
అనూహ్యం

ఒడిదుడుకులు ఎదురైనా
కావాలి ప్రతిఒక్కరికీ
ఆత్మస్థైర్యంతో
తట్టుకునే మనోనిబ్బరం

వడ్డించిన విస్తరి జీవితమని
భ్రమ చెందక
సమస్యనధిగమిస్తూ సాగడమే
మహోన్నత వ్యక్తిత్వం

అన్నివేళలా సహకరించని
ఆత్మాభిమానం
పరిస్థితులకు అనుగుణంగా
మారడమే మానవనైజం

సమస్త మానవాళి
సమున్నత సయోధ్యభావనతో
నిష్కల్మష హృదయంతో
మెలిగితే జన్మధన్యం



సిరిపురం వాణిశ్రీ
కరీంనగర్

## బతుకమ్మ, విజయదశమి వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

**(వరంగల్ జోర్దార్ ప్రతినిధి)**బతుకమ్మ నవరాత్రులు, విజయదశమి ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా, వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మాజీ మంత్రి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.

మంగళవారం ఉత్సవాల ఏర్పాట్లపై ఉర్సు రంగలీల మైదానంలో పోలీస్ కమిషనర్ శ్వేత, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, +జీవీజ కమిషనర్ టి.వెంకన్న, ఉత్సవ కమిటీ సభ్యులు సంజయ్ తదితరులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి తూర్పు నియోజక వర్గ ఎమ్మెల్యే కొండా సురేఖ గారు మాట్లాడుతూ బతుకమ్మ నవరాత్రుల సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, వైద్య సేవలు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని వారు సూచించారు.

తొమ్మిది రోజుల పాటు మొబైల్ టాయిలెట్లు అందుబాటులో ఉంచాలని, ప్రతిరోజూ కార్యక్రమాలు ముగిసిన వెంటనే వ్యర్థాలను తొలగించి ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రధాన రహదారులను ముందుగానే పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని ఆర్అం డబీ అధికారులకు సూచించారు.

**5-6 వేల మందికి ఏర్పాట్లు**

విజయదశమి సందర్భంగా రాంలీలా మైదానంలో నిర్వహించే రావణ వధ కార్యక్రమానికి సుమారు 5 వేల నుంచి 6 వేల మంది హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. గత రెండేళ్ల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భద్రత, ట్రాఫిక్, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, వైద్యం, అగ్నిమాపక ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అధికారులను కోరారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్వేతా మాట్లాడుతూ గతంలో నిర్వహించిన బతుకమ్మ ,దసరా ఉత్సవాల ఏర్పాట్లలో ట్రాఫిక్ డైవర్షన్ , ట్రాఫిక్ జామ్ నియాత్రణ ఏర్పాట్లలో పోలీసు యంత్రాంగం ఉత్సవ కమిటీ సహకరిస్తుందని అన్నారు.

**క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ**

కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ట్రాఫిక్, పోలీస్, అగ్నిమాపక, విద్యుత్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సౌండ్ నియంత్రణ నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఆదేశించారు.

దసరా రోజున ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడంతో పాటు టూరిజం, డీఆర్డీవో ఆధ్వర్యంలో స్టాళ్లు ఏర్పాటు తో పాటుసాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాట్లు చేయాలని సూచించారు.




**చిన్నారుల భద్రతకు ప్రత్యేక చర్యలు**

ఉత్సవాలకు వచ్చే చిన్నారులు తప్పిపోకుండా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

పిల్లల చేతికి తల్లిదండ్రుల మొబైల్ నంబర్‌తో కూడిన ట్యాగ్‌ను ఫ్రెండ్షిప్ బ్యాండ్ తరహాలో ఏర్పాటు చేస్తే, తప్పిపోయిన సందర్భంలో వారిని తల్లిదండ్రులకు సులభంగా అప్పగించేందుకు వీలుంటుందని తెలిపారు.

ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సంజయ్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని బతుకమ్మ, దసరా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సహకరించాలని కోరారు.

ఈ కార్యమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, సెంట్రల్ జోన్ డీసీపీ కవిత, గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాశ్, డియార్వో విజయలక్ష్మి, ఆర్డీవో సుమ సంబంధిత శాఖఅదికారులు మరియు,ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు గోపాల్ నవీన్ రాజు
కమిటీ అధ్యక్షుడు నాగపూరి సంజయ్ బాబు, జనరల్ సెక్రెటరీ మెడిది మధుసూదన్, ప్రధాన కార్యదర్శి మధుసూదన్,
కోశాధికారి మండ వెంకన్న గౌడ్, సంయుక్త కోశాధికారి వెలిది శివమూర్తి, ఉత్సవ కన్వీనర్ వొడ్నాల నరేందర్, ట్రస్ట్ చైర్మన్ వంగరి కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



**చింతూరు,(జోర్దార్ బ్యూరో):**ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చింతూరు ఐటీడీఏ ఎదుట వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. చింతూరు డివిజన్‌లోని 11 పీహెచ్‌సీలు, రెండు సీహెచ్‌సీలకు చెందిన సుమారు 100 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు 100 శాతం గ్రాస్ జీతం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వంతో ఐదుసార్లు చర్చలు జరిపినా సానుకూల స్పందన రాకపోవడంతో సమ్మెకు దిగాల్సి వచ్చిందని రాష్ట్ర కో-చైర్మన్ టి. జోగారావు తెలిపారు. కార్యక్రమానికి ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బంగారు వెంకటేశ్వర్లు, ఐఎన్‌టీయూసీ నాయకుడు డి. శ్రీనివాస్ తదితరులు మద్దతు తెలిపారు.

## ఆరోగ్య చికిత్సకు
## రూ.1.75 లక్షల ఎల్ఓసీ అందజేత

**ఇల్లంతకుంట,(జోర్దార్ ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలం బూజునూరు గ్రామానికి చెందిన మచ్చర్ల మొగిలి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ స్పందించారు. అధికారులతో మాట్లాడి వెంటనే రూ.1.75 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ప్రణవ్‌తో పాటు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేయాలి

**చింతూరు,(జోర్దార్ బ్యూరో):**ఈ నెల 8న కాకవాడలో ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేయాలని జనసేన చింతూరు మండల అధ్యక్షుడు మడివి రాజు పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజనుల సంక్షేమంపై పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. రహదారులు, విద్య, వైద్యం, ఉపాధి తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లేందుకు పర్యటనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మడివి రాజు కోరారు.



## బీసీలపైముమ్మాటికి ‘ దాసరి ’ప్రేరేపిత దాడులే

- అవి బీసీ సమాజం పైనే దాడులు
- ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసులు ఉప సంహరించుకోవాలి
- దాడులను ఖండించిన నాలుగు బీసీ సంఘాల సంయుక్త ప్రకటన

**(పెద్దపల్లి: జోర్దార్ ప్రతినిధి)** పెద్దపల్లి నియోజకవర్గంలో ఇటీవల జరిగిన బి.ఆర్.ఎస్ పార్టీ బీసీల సమావేశంలో బీసీలపై జరిగిన దాడులు మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ప్రేరేపిత దాడులేనని నాలుగు బీసీ సంఘాలు సయుక్తంగా ఖండించాయి.

మంగళవారం పెద్దపెల్లి ఆర్కే గార్డెన్ లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో బహుజన ప్రజాస్వామిక వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తాడూరు శ్రీమన్నారాయణ తో పాటు పెద్దపెల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్లవెల్లి శంకర్. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కందుల సదాశివ్ .రాష్ట్ర జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామిని రాజేశం లు దాసరి మనోహర్ రెడ్డి వ్యవహార శైలిపై మండిపడ్డారు. మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి బీసీలపై ప్రేరేపిత దాడులే కాకుండా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును బీసీలపై నమోదు చేయాలని పెద్దపల్లి పోలీసులపై ఒత్తిడి చేయడం బీసీలపై దాసరి అక్రోషం ఎంత ఉందో తెలుస్తుందని వారన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు దాసరి మనోహర్ రెడ్డి వ్యక్తులే నమోదు చేశారు కాబట్టి సంబంధిత కేసును మనోహర్ రెడ్డి ఉపసరించుకోవాలని వారు డిమాండ్ చేశారు .బీసీలపై పెట్టిన కేసులు ఉపా సంహరించుకునే దానుక జిల్లాలో బీసీ ఉద్యమాలను లేవదీస్తామని నాలుగు సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సంయుక్తంగా పేర్కొన్నారు. బి.ఆర్.ఎస్ బిసి సమావేశమైనప్పటికీ జరిగిన సంఘటన బీసీ సమాజంపై దాడి చేసినట్లుగా ఉందని వారన్నారు. భవిష్యత్తులో ఆయా రాజకీయ పార్టీల ఆధిపత్య వర్గాల వారు బీసీలపై ప్రేరేపిత దాడులు చేస్తే వారికి రాజకీయ జీవితాలకు బొంద పెట్టడం ఖాయమని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలపై దాడులను నిరసిస్తూ బీసీ రక్షణ చట్టం తేవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని ఈ సమావేశం ద్వారా డిమాండ్ చేశారు. బీసీ సమావేశంలో పాల్గొన్న బి.ఆర్.ఎస్ ఎస్సీ నాయకులు మనోహర్ రెడ్డి కుట్రలో భాగంగా బిసి వర్గాల వ్యక్తులపై కేసులు పెట్టడం ఎస్సీ బీసీల మధ్య ఉన్న సోదర భావాన్ని విడదీయడానికే అని వారు పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పెరుగుతున్న బీసీ భావజాలం సహించలేకనే ఆధిపత్య కులాల రాజకీయ నేతలు కుట్రలో భాగంగానే కావాలనే హింసాత్మక దాడులకు ఉసిగొలుపుతున్నారని వారు అన్నారు. బీసీ సమాజం ఆధిపత్య కులాల కుట్రలను భగ్నం చేస్తూ ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. బీసీల మధ్యన ఐక్యత చెడ కొట్టడానికి కులాల మధ్యన చిచ్చు రేపుతున్న వారిపై బీసీ సమాజం సూక్ష్మ దృష్టితో ఆలోచించి వారి కుట్రాలను భగ్నం చేయాలని పిలుపునిచ్చారు ఆధిపత్య వర్గాల వారి ఉచ్చులో పడి కనీసం కనీస విశ్లేషణ లేకుండా మనం తీసుకునే నిర్ణయాలు మన బీసీల భవిష్యత్తును అందాకారములో నెడుతున్నారని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల బీసీ నేతలైన మ్యాడగోని శ్రీనివాస్,కందుల అశోక పటేల్, చర్లపల్లి సురేష్ గౌడ్, శంకర్ గౌడ్ ,రాజేందర్, సురేష్, బొల్లం భూమేష్, సురేష్ విశ్వకర్మ .మహేష్, బొడ్డుపల్లి లక్ష్మణ్, తదితర బీసీ సంఘాల ప్రతిదులు లతోపాటు 11 వివిధ కుల సంఘాల పరిధిలో పాల్గొన్నారు పాల్గొన్నారు



## అంగన్‌వాడీ కేంద్రాల్లో సేవా సంకల్ప్ అభియాన్



**హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా బీజేపీ హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పండ్లు పంపిణీ చేసి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలనుసన్మానించారు.చిన్నారుల ఆరోగ్యం, పోషణ కోసం అంగన్‌వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలను తూర్పాటి రాజు అభినందించారు. చిన్నారుల సంక్షేమం, మహిళా సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ కోలుగూరి సుమలత, గంగిశెట్టి ప్రభాకర్, సబ్బని రమేష్, తిప్పబత్తిని రాజు, పైళ్ల వెంకట్‌రెడ్డి, ఇల్లందుల ప్రణీత్, నరాల రాజశేఖర్, ధామెర అనురాగ్, పదారి సుమన్, కొడిమ్యాల పవన్‌కుమార్, ఈదులకంటి శ్రీనివాస్‌రెడ్డి, కొలుగూరి అనిల్‌కుమార్, అంకటి వాసు, యాట రాజేష్, బోడిగే రాధ, సబ్బని మాధవి, ఎర్ర శ్రీధర్, మోలుగూరి రాజు, పిట్ట విజయ్, బెజ్జంకి రాజేందర్, బండి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సంక్షేమ కార్యాలయంలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి పెత్తనమా?

- అధికారులు, సిబ్బంది ఉండగానే పోషణ్ అభియాన్ బ్లాక్ కో-ఆర్డినేటర్‌కు జిల్లా కార్యాలయంలో విధులు?
- రామగుండం ఐసీడీఎస్‌లో జీతం.. జిల్లా కార్యాలయంలో పని అంటూ ఆరోపణలు
- అంగన్వాడి నియామకాల్లోనూ జోక్యం చేసుకుంటున్నారంటూ ఫిర్యాదులు

**(పెద్దపల్లిజోర్దార్ నిఘా బృందం)**జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో అధికారులు, రెగ్యులర్ సిబ్బంది అందుబాటులో ఉన్నప్పటికీ ఓ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగితో కీలకమైన కార్యాలయ పనులు చేయిస్తున్నారనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి.

పోషణ్ అభియాన్ బ్లాక్ కో-ఆర్డినేటర్‌గా పనిచేస్తున్న హసీబ్ జిల్లా కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సూపరింటెండెంట్, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ వంటి సిబ్బంది ఉండగానే బ్లాక్ స్థాయి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగికి జిల్లా కార్యాలయంలో ఎలాంటి అధికారిక బాధ్యతలు అప్పగించారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.




ఆయన అసలు విధులు రామగుండం ఐసీడీఎస్ పరిధిలో ఉన్నప్పుడు జిల్లా కార్యాలయంలో విధులు నిర్వహించేందుకు ఎవరి అనుమతి ఉందనే అంశంపై స్పష్టత అవసరమని పలువురు కోరు తున్నారు.

**రామగుండంలో విధులు ఎవరు నిర్వహిస్తున్నారు?**

హసీబ్ రామగుండం ఐసీడీఎస్ పరిధిలో జీతం పొందుతూ జిల్లా కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

అదే నిజమైతే ఆయన స్థానికంగా నిర్వహించాల్సిన బాధ్యతలను ఎవరు నిర్వర్తిస్తున్నారు?

జిల్లా కార్యాలయంలో ఆయనకు కేటాయించిన అధికారిక విధులు ఏమిటి? అనే ప్రశ్నలు ఉత్పన్న మవుతున్నాయి.

**అంగన్వాడి నియామకాల్లోనూ పాత్రపై ప్రశ్నలు**

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి అయినప్పటికీ అంగన్వాడీ కార్యకర్తల నియామక ప్రక్రియలోనూ హసీబ్ కీలకంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నియామక ప్రక్రియలో ఆయనకు అధికారికంగా ఏమైనా బాధ్యతలు అప్పగించారా?

లేక నిబంధనలకు విరుద్ధంగా జోక్యం చేసుకుంటు న్నారా?

అనే అంశంపై సమగ్ర విచారణ జరపాలని అభ్యర్థనలు వస్తున్నాయి.

**గతంలోనూ ఆరోపణలు వచ్చినట్లు ప్రచారం**

గతంలో మంథని ఐసీడీఎస్ కార్యాలయంలో ఆయనపై పలు ఆరోపణలు వచ్చినప్పటికీ, ప్రస్తుతం జిల్లా కార్యాలయంలో ఎలాంటి బాధ్యతలతో పనిచేస్తున్నారనే దానిపై కూడా స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని పలువురు అంటున్నారు.

అధికారులు, రెగ్యులర్ సిబ్బంది అందుబాటులో ఉన్న సమయంలో ఒక అవుట్‌సోర్సింగ్ ఉద్యోగికి జిల్లా కార్యాలయంలో విధులు అప్పగించడంపై ఉన్నతాధికారులు వివరణ ఇవ్వాలని, ఆయన విధులు, హాజరు, జీతం,

డ్యూటీ కేటాయింపు, అంగన్‌వాడీ నియామకాల్లో పాత్ర తదితర అంశాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరుతున్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

# ఉపఎన్నిక వస్తుందో రాదో తెలియదు..

# ప్రచారం మాత్రం జోరుగా!

- ఎథిక్స్ కమిటీ నిర్ణయానికి ముందే గ్రామాల్లో రాజకీయ పార్టీల హడావుడి
- బతుకమ్మ.. వినాయక చవితి.. బొడ్డెమ్మ వేడుకలే ప్రచార వేదికలు
- అభ్యర్థులు ఖరారు కాకముందే ఆశావహుల ముమ్మర ప్రయత్నాలు
- అక్టోబర్ 8న కమిటీ నిర్ణయంపై హుజురాబాద్‌లో ఉత్కంఠ




**(కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి)**హుజురాబాద్ నియోజకవర్గంలో ఉపఎన్నిక జరుగుతుందా? లేదా? అన్నది ఇంకా తేలలేదు. ఎథిక్స్ కమిటీ నిర్ణయం కోసం రాజకీయ వర్గాలు, ప్రజలు ఎదురు చూస్తున్నారు. అయితే నిర్ణయం వెలువడక ముందే నియోజకవర్గంలోని గ్రామాల్లో మాత్రం ఎన్నికల సందడి మొదలైంది. గత పది రోజులుగా హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లంతకుంట, వీణవంక, కమలాపూర్ మండలాల్లో రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ఆశావహుల కదలికలు పెరిగినట్లు తెలుస్తోంది.

**వేడుకలే ప్రచార వేదికలు**

బతుకమ్మ, వినాయక చవితి వేడుకల సందర్భంగా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో రాజకీయ నాయకులు, ఆశావహులు విస్తృతంగా పాల్గొంటున్నట్లు సమాచారం. ఇటీవల వినాయక విగ్రహాల వద్ద జరిగిన కార్యక్రమాల్లోనూ రాజకీయ ప్రచారం కనిపించగా.. ప్రస్తుతం బొడ్డెమ్మ ఆటల సందర్భంగా కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో గ్రామాల్లో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలకు సైతం రాజకీయ రంగు పులుముకుంటోందన్న చర్చ సాగుతోంది.

**అభ్యర్థులు ఎవరో తెలియకముందే..**

ఉపఎన్నిక వస్తుందా? రాదా? అన్నది స్పష్టతకు రాకముందే గ్రామస్థాయి నుంచి మండల, నియోజకవర్గ స్థాయి వరకు రాజకీయ సమీకరణాలపై చర్చలు మొదలయ్యాయి. ప్రధాన రాజకీయ పార్టీల నుంచి అధికారికంగా అభ్యర్థులు ఎవరన్నది ఇంకా ఖరారు కాకపోయినా.. పలువురు ఆశావహులు మాత్రం తామే పోటీలో ఉన్నట్లుగా సామాజిక మాధ్యమాలు, వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం చేసుకుంటున్నట్లు సమాచారం.

**ఉద్యోగానికి రాజీనామా.. పోటీకి సన్నాహాలు?**

ఇదే క్రమంలో ఆదిలాబాద్ నియోజకవర్గానికి చెందిన ఓ పోలీసు అధికారి ఉద్యోగానికి రాజీనామా చేసి హుజురాబాద్ ఉపఎన్నికలో పోటీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారన్న ప్రచారం కూడా రాజకీయ వర్గాల్లో సాగుతోంది. నియోజకవర్గానికి దూరంగా ఉన్న కొందరు రాజకీయ నాయకులు, ఆశావహులు సైతం సామాజిక మాధ్యమాల ద్వారా తమ ఉనికిని చాటుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

**8న ఏం తేలనుంది?**

పాడి కౌశిక్‌రెడ్డి వ్యవహారంపై తెలంగాణ అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ అక్టోబర్ 8న మరోసారి సమావేశం కానుంది. కౌశిక్‌రెడ్డి వివరణను పరిశీలించి తదుపరి నిర్ణయం తీసుకునే అంశం కమిటీ ముందుంది.

అయితే ఎథిక్స్ కమిటీ నిర్ణయం, అనంతరం జరిగే రాజ్యాంగబద్ధమైన తదుపరి ప్రక్రియలపై ఆధారపడి మాత్రమే హుజురాబాద్‌లో ఉపఎన్నికపై స్పష్టత వచ్చే అవకాశం ఉంటుంది. ప్రస్తుతానికి మాత్రం ఉపఎన్నికపై అధికారిక స్పష్టత లేకపోయినా.. నియోజకవర్గంలో రాజకీయ వేడి మాత్రం ముందుగానే రాజుకుంది.

**ఓట్ల పండుగకు సిద్ధమవుతున్నారా?**

గతంలో ఉపఎన్నికను ఎదుర్కొన్న హుజురాబాద్ ఓటర్లకు మరోసారి ఎన్నికల సందడి కనిపించనుందా? అన్న ఆసక్తి నెలకొంది. అక్టోబర్ 8న ఎథిక్స్ కమిటీ నిర్ణయం వెలువడే అవకాశం ఉండటంతో అందరి చూపు అటువైపే ఉంది. నిర్ణయం ఏమవుతుందో తెలియకపోయినా.. గ్రామాల్లో మాత్రం ఎన్నికల గంట మోగినట్టే రాజకీయ కదలికలు వేగం పుంజుకోవడం ఇప్పుడు హుజురాబాద్‌లో చర్చనీయాంశంగా మారింది.

# చిన్నారుల కలలకు చిత్రరూపం




- 25 కోట్ల పిల్లల కలలు చిత్రలేఖన పోటీ

**హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:**ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా 25 కోట్ల పిల్లల కలలు కార్యక్రమాన్ని హుజురాబాద్ మాంటిస్సోరి స్కూల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి,తమ కలలు, ఆలోచనలు, సృజనాత్మకతను చిత్రాల రూపంలో ఆవిష్కరించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాటాడుతూ చిన్నారులే దేశ భవిష్యత్తని, వారి కలలకు సరైన దిశానిర్దేశం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.
పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు అందజేశారు.
ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, గంగిశెట్టి ప్రభాకర్, సబ్బని రమేష్, గంగిశెట్టి రాజు, కౌన్సిలర్ కోలుగురి సుమలత, తిప్పబత్తిని రాజు, పైళ్ల వెంకట్‌రెడ్డి, ఇల్లందుల ప్రణీత్, ఎర్ర శ్రీధర్, దామెర అనురాగ్, నరాల రాజ శేఖర్, అంకుటి వాసు, పడారి కొమురయ్య, కొడిమ్యాల పవన్‌కుమార్, గుర్రం సంతోష్, ఈదులకంటి శ్రీనివాస్‌రెడ్డి, కొలుగూరి అనిల్‌కుమార్, యాట రాజేష్ ఖన్నా,దాసరి వీరన్న,కాష వెంకటేష్, పూర్ణం చందర్, పర్ధం విజయ్, తూర్పాటి రామచందర్,పిట్ట విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాకర్స్‌తో

# వొడితల ప్రణవ్ ఆత్మీయ ముచ్చట్లు

**హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:**హుజురాబాద్ పట్టణంలోని మార్నింగ్ వాకర్స్‌తో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ మంగళవారం సరదాగా ముచ్చటించారు. సైదాపూర్ క్రాస్‌రోడ్డులోని చాయ్ దుకాణానికి వెళ్లి కార్మికులు, స్థానిక ప్రజలను ఆత్మీయంగా పలకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, మార్నింగ్ వాకర్స్ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ఎచ్చమ్మ కథలతో సాహిత్య ప్రక్రియ చేసిన

# పాకాల యశోద రెడ్డి

ఒక జాతి సంస్కృతిలో ఆ జాతి జీవన విధానం ప్రతిఫలిస్తుంది. ఈ సంస్కృతీ సర్వస్వం ఆ జాతి భాషలో నిక్షిప్తమై జీవిస్తుంది. ఒక భాషలో ఒక నానుడి కానీ, సామెత కానీ, జాతీయం కానీ అలవోకగా పుట్టదు. ఆయా జాతీయులు తలలు పండిన వారి అనుభవరాశిని కాచి, వడబోసి నిగ్గుదేల్చిన సారమే ఈ నుడికారపు ఇంపు సొంపులు. అందుకే అవి భాషకు జీవనాడి, ప్రాణ ధాతువుల వంటివి అంటారు యశోదారెడ్డి.
తెలంగాణ ప్రాంతం నిజాం పాలనలో కునారిల్లిన సమాజం నుంచి మొదలుకొని అంటే 1930వ దశకం నుండి 2007 దశకం సగం కాలం వరకూ యశోదారెడ్డి మూడు తరాలనూ, ఆ తరాలలో వచ్చిన అనేక మార్పులనూ గమనించారు. గ్రామాల్లో, పట్టణాల్లో వేగవంతంగా వచ్చిన మార్పులు, కుటుంబాల్లో వాటి భావజాలాల్లో వాటి ప్రభావాలూ, తదనుగుణంగా వచ్చిన మార్పులనూ గుర్తించిన ఆమె వాటన్నింటిని తన కథల్లో ప్రస్ఫుటింపజేస్తూ ప్రస్తావించారు. ఆచార్య పాకాల యశోదారెడ్డి 1929 ఆగష్టు 8న మహబూబ్‌నగర్ జిల్లా బిజినేపల్లి గ్రామంలో జన్మించారు. ఆమె తండ్రి కత్తి కాశిరెడ్డి, తల్లి సరస్వతమ్మ. గ్రామంలో అందరూ ఆమెను ఎచ్చా, ఎచ్చమ్మా అని పిలిచేవారట.
తెలుగు నుడికారాన్ని గురించి ఈ తెలంగాణ భాషా ప్రేమికురాలు ఏమంటారంటే 'ఇప్పటి మన వ్యవహార భాష సామెతల సొంపును, నుడికారపు సొగసును, జాతీయపు బిగువును కోల్పోయి కేవలం అభిప్రాయ ప్రకటనకు ఉపకరణ రూపంలో యాంత్రికంగా మారింది. ఈ స్థితి అనేక భాషల ప్రభావంతో సంభవించిన దారిద్ర్యం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ అసలు సిసలైన తెలుగు భాషా రుచిని ఆస్వాదించదలిచితే తెలంగాణపు తెలుగును చదవండి,



వినండి' అంటారు.
సాహిత్యంలోని అనేక ప్రక్రియలను తన కలం ద్వారా సృజించినప్పటికీ పల్లె తెలంగాణను అక్షరాల ఆవిష్కరించిన ఎచ్చమ్మ కథలు ఆమెకు గుర్తింపు నిచ్చాయి. అచ్చమైన తెలంగాణ మాండలికంలో కథలు రాసిన తొలి తరం తెలంగాణ రచయిత్రిగా చరిత్రలో ఆమె పేరు శాశ్వతంగా నిలిచిపోయింది. ఆమే ప్రముఖ రచయిత్రి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షురాలు డాక్టర్ పాకాల యశోదారెడ్డి.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత అచ్చమైన యాస వినిపిస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో నిరాధరణకు గురైన తెలంగాణ యాసను తన కథల ద్వారా బతికించారు యశోదరెడ్డి. ప్రతి కథలోనూ తెలంగాణ గ్రామీణ ప్రాంత ఆత్మ అక్షరాల్లో పొదిగి ఉంటుంది. చదివిన తర్వాత పాఠకుల మనసులో ఒదిగిపోతుంది. దక్కన్ రేడియోలో తెలంగాణ మాండలికంలో ప్రసంగాలు చేసిన తొలి రచయిత ఆమె. యశోద రెడ్డి రచనలు భాషాభిమానులకు నిధులు. వెతుక్కుంటే అందులో ఎన్నో సామెతలు, ఉపమానాలు, చమత్కారాలు అంతర్లీనమై పాఠకులను అలరిస్తాయి. ఆమె ప్రసంగాలు విని తెలంగాణ భాష ఇంత అందమైన యాస అని చాలా మంది అబ్బుర పడేవారట.మహబూబానగర్ జిల్లా బిజినేపల్లిలో యశోద జన్మించారు. ఆమె తల్లిదండ్రులు సరస్వతమ్మ, కాశిరెడ్డి. చిన్నతనంలోనే అమ్మను కోల్పోయిన ఆమె బంధువుల వద్ద పెరిగారు. చదువుపై ఆమెకు ఉన్న ఆసక్తిని గమనించిన రాజా బహదూర్ వెంకట్రామరెడ్డి ఆమెను హైదరాబాద్ నారాయణగూడలోని మాడపాటి బాలికల పాఠశాలలో చేర్చారు. ఆ రోజుల్లో హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ గా పనిచేసే ఆయన చదువుపై ఆసక్తి ఉన్న ఆడపిల్లలు పట్టణంలో చదువుకునేందుకు వీలుగా వసతిఏర్పాటు కూడా చేసేవారట. అలా హైదరాబాద్ లో ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేసిన యశోద విజయవాడలో ఆంధ్ర మెట్రిక్ పరీక్షను ప్రత్యేక అనుమతితో రాశారు. ఆమెతో పాటు మరో ముగ్గురు అమ్మాయిలు కూడా ఈ పరీక్ష రాశారు. గుంటూరు ఎసి కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్, హైదరాబాద్ ఉమెన్స్ కాలేజీలో సెకండ్ ఇయర్ పూర్తి చేశారు.
కరీంనగర్ జిల్లా మానకొండూరు సమీపంలోని అన్నారం గ్రామవాసి ప్రముఖ చిత్రకారుడు పాకాల తిరుమలరెడ్డితో పెళ్లి జరిగింది. రాతకు గీత తోడైంది. భర్త ప్రోత్సాహంతో ఆమె ఉన్నత విద్య పూర్తి చేశారు. ప్రైవేట్ గా డిగ్రీ చదివి ఉస్మానియా యూనివర్సిటీ నించి ఎం.ఎ (తెలుగు), ఎం.ఎ (సంస్క-తం) పూర్తిశారు. తెలుగు సాహిత్యంలో పి హెచ్ డీ తో పాటు ఆలీగర్ యూనివర్సిటీ నించి డి.లిట్ కూడా అందుకున్నారు. హిందీ, ఉర్దూ, కన్నడ భాషల్లో ప్రావీణ్యంతో పాటు జర్మన్ భాషలో డిప్లొమా కూడా చేశారు. కోఠీ విమెన్స్ కాలెజిలో తెలుగు అధ్యాపకురాలిగా తన ప్రస్థానం ప్రారంభించి ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ పదవీవిరమణ చేశారు. యూనివర్సిటీ అకడమిక్ కౌన్సిల్ మెంబర్ గా, కేంద్ర సాహిత్య అకాడమీ మెంబర్ గా, అధికార భాషాసంఘం అధ్యక్షురాలిగా అనేక స్థాయిలో పనిచేశారు.
కథ, కవిత, వ్యాస ప్రక్రియల్లో ఆమె ఎన్నో రచనలు చేశారు. వందకు పైగా కథలు రాసినా అందులో కొన్ని కథలు మాత్రమే మూడు కథా సంపుటాలుగా వచ్చాయి. ఎచ్చమ్మ కతలు బాగా ప్రాచుర్యం పొందిన కథా సంపుటి. ఉగాదికి ఉయ్యాల, భావిక కవితా సంపుటాలు, కథలూ నవలలూ–ఒక పరిశీలన, కథా చరిత్ర, భారతంలో స్త్రీ, ఆంధ్ర సాహిత్య వికాసం, హరివంశము ఉత్తర భాగము, పారిజాతాపహరణం, తెలుగులో హరివంశములు వ్యాస సంపుటాలుగా వచ్చాయి.
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఉత్తమ రచయిత్రి అవార్డు, సుశీలా నారాయణ రెడ్డి అవార్డు, నాళం కృష్ణారావు అవార్డు, సురవరం ప్రతాపరెడ్డి అవార్డులూ అందుకున్న ఆమె ఎచ్చమ్మ కతల యశోదగా పాఠకుల మనసులో నిలిచిపోయారు. యశోద రెడ్డి అక్టోబర్ 7 2007 న మరణించారు.
తెలంగాణ యాసలో సాగే ఆమె రచనలపై చాలామంది పరిశోధనలు చేసి డాక్టరేట్‌లు అందుకున్నారు.

**అక్టోబర్ 7 న కవయిత్రి పాకాల యశోద రెడ్డి వర్ధంతి సందర్భంగా**

**కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా**
**9848445134**

# పీసరలో దొంగల బీభత్సం



- బోరు మోటార్ వైరు, స్టార్టర్ బాక్స్ చోరీ-రైతుకు నష్టం

**(వరంగల్ జోర్దార్ ప్రతినిధి)**వరంగల్ జిల్లా వేలేరు మండలం పీసర గ్రామానికి చెందిన రైతు కంటెవాడ నాగేశ్వరరావుకు చెందిన వ్యవసాయ బావి వద్ద సోమవారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. గుర్తుతెలియని వ్యక్తులు బోరు మోటార్‌కు సంబంధించిన సుమారు 20 మీటర్ల వైరు, ఫ్యూజులు, స్టార్టర్‌కు సంబంధించిన డబ్బా, ఆటోమేటిక్ తదితర విద్యుత్ సామగ్రిని ఎత్తుకెళ్లారు.
ఈ చోరీ కారణంగా రైతు నాగేశ్వరరావు తీవ్రంగా నష్టపోయారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రైతుకు ఈ ఘటన మరింత భారంగా మారడంతో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
వ్యవసాయానికి అవసరమైన బోరు మోటార్ సామగ్రి చోరీ కావడంతో పంటలకు నీరు అందించే పరిస్థితి లేక రైతు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు, పోలీసులు స్పందించి చోరీకి పాల్పడిన వారిని గుర్తించి, రైతుకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాల్లో డిగ్రీ ఇదే రాజకీయం!

- ఉత్తర్వులు రాకముందే అనధికారికంగా నియామకమేమిటి?
- అర్హత ధ్రువపత్రాల విషయంలో వరంగల్ డీఈఓ ఈజీ
- స్థానిక అర్హత లేని వారికి పోస్టులు దక్కలా (జగన్మాత) అధికారికి పెద్దపీట?
- డీఈఓకు బాబాయుడు దేవేందర్ ఫిర్యాదు..
- న్యాయం జరగకపోతే కలెక్టరేట్‌కు ముట్టడిస్తామంటున్న వేలాది అధ్యాపకులు

**వరంగల్ జోర్దార్ ప్రతినిధి:**ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అతిథి అధ్యాపకుల (గెస్ట్ ఫ్యాకల్టీ) నియామకాల విషయంలో అధికారుల వ్యవహారశైలి విమర్శలకు తావిస్తోంది. ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు వెలువడినా, స్థానికంగా అధికారులు నిబంధనలను పక్కనపెట్టి వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అర్హత కలిగిన అధ్యాపకులను పక్కనపెట్టి కొందరికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.
ఇటీవల జరిగిన స్థానిక అర్హతల ధ్రువీకరణ విషయంలోనూ పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అర్హత కలిగిన వారికి అవకాశం కల్పించకుండా, నిబంధనలకు విరుద్ధంగా కొందరికి అవకాశం కల్పిస్తున్నారని పలువురు అధ్యాపకులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పక్కనపెట్టి అధికారుల ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యాశాఖ డైరెక్టర్ 2026--27 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపకుల నియామకాలు చేపట్టాలని ఈ నెల 7న ఆర్‌సీ నెం. సీఐఈ/ఎస్ఆర్/జీఎఫ్ఏ/1/2024-25 తేదీతో ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ ఉత్తర్వులు వెలువడకముందే వరంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి సంబంధించి ప్రక్రియ చేపట్టారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ వ్యవహారంపై పలువురు అధ్యాపకులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అర్హత కలిగిన అభ్యర్థులకు అన్యాయం జరిగితే న్యాయం కోసం పోరాటం చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు.

**దరఖాస్తు ఇవ్వకుండానే సెలక్షన్!**

డైరెక్టర్ ఉత్తర్వులు వెలువడకముందే వరంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ లెక్చరర్‌గా ఒకరిని ఎంపిక చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులను ప్రశ్నించినప్పటికీ సరైన సమాధానం ఇవ్వలేదని ఫిర్యాదుదారులు చెబుతున్నారు.

**స్థానికతపై అనుమానాలు.. ములుగు-2 అభ్యర్థికి మేలు?**

ఇంటర్మీడియట్ కమిషనరేట్ నిబంధనల ప్రకారం స్థానికతకు ప్రాధాన్యం ఉండాల్సి ఉన్నప్పటికీ, గెస్ట్ లెక్చరర్ నియామకాల్లో నిబంధనలను పక్కనపెట్టారని ఆరోపణలు ఉన్నాయి. అర్హతలు, స్థానికత, సీనియారిటీ తదితర అంశాలను పూర్తిగా పరిశీలించి నియామకాలు చేపట్టాలని అధ్యాపకులు కోరుతున్నారు.
నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు జరిగితే వాటిని రద్దు చేసి, అర్హులైన అభ్యర్థులకు అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరుతున్నారు.

# ఆర్‌టీవీ కార్యాలయంపై దాడికి యత్నించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్..!



కాంగ్రెస్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆర్‌టీవీ కార్యాలయంపై దాడికి ప్రయత్నించారు. భూకబ్జాలపై ప్రత్యేక వార్తా కథనాలు ప్రసారం చేయడంతో ఆగ్రహించిన ఆయన మంగళవారం తన అనుచరులతో కలిసి ఆర్‌టీవీపై దాడికి యత్నించారు.
మైనంపల్లి భూ కబ్జాలపై ఆర్‌టీవీ ప్రత్యేక కథనాలు ప్రసారం చేయడంతో ఎమ్మెల్యే రోహిత్ దాడికి యత్నించారు. మంగళవారం రాత్రి జూబ్లిహిల్స్ సీబీఐ కాలనీలోని ఆర్‌టీవీ కార్యాలయానికి వచ్చిన ఆయన విధ్వంసానికి పాల్పడాలనుకున్నారు. అడ్డుకునేందుకు వచ్చిన పోలీసులను లెక్కచేయని మైనంపల్లి వారితో వాగ్వాదానికి దిగారు. అంతేకాదు పోలీసులపై ఆయన తిరగబడ్డారు. దాంతో, ఆర్‌టీవీ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



# కరీంనగర్ జిల్లా కేంద్ర ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యమే

## 25 ఏళ్ల భాస్కర్ ప్రాణం బలిగొందా?

- **విచారణ జరిపి న్యాయం చేయాలని ముఖ్యమంత్రికి మృతుని తల్లి పద్మ ఫిర్యాదు**








**ఏం జరిగింది?**

ఎలాంటి దీర్ఘకాలిక రోగం లేని 25 ఏళ్ల యువకుడు కేవలం కడుపులో మంటతో కరీంనగర్ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి, మరుసటి రోజు ఉదయమే ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. డ్యూటీలో ఉన్న జూనియర్ వైద్యులు సరైన పరీక్షలు చేయక, రోగాన్ని అంచనా వేయలేక నిర్లక్ష్యంగా వ్యవహరించడమే మృతికి కారణమని మృతుని తల్లి పద్మ ఆరోపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేసింది.

**ఘటన వివరాలు**

బాధితురాలు పద్మ కథనం ప్రకారం.. ఆగస్టు 28వ తేదీ ఉదయం ఆమె కుమారుడు ఏం. భాస్కర్ (25 సం.) కడుపులో మంటతో కరీంనగర్ జిల్లా కేంద్ర ఆసుపత్రి ఎమర్జెన్సీ వార్డులో చేరాడు. అయితే అక్కడ ఉన్న వైద్యులు కనీస పరీక్షలు కూడా సరిగా నిర్వహించలేదని, రోగ నిర్ధారణ చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారని తల్లి వాపోయింది.

**ప్రాణం పోయే వరకు పట్టించుకోలేదు - తల్లి ఆవేదన**

"సకాలంలో సరైన పరీక్షలు చేసి, పరిస్థితి విషమంగా ఉందని గుర్తించి పై ఆసుపత్రికి రిఫర్ చేసి ఉంటే నా కొడుకు బతికేవాడు" అని తల్లి పద్మ కన్నీటి పర్యంతమవుతోంది. మరుసటి రోజు ఉదయానికే భాస్కర్ ప్రాణాలు విడవడం వైద్యుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆమె ఆరోపిస్తోంది.

**1. ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలి.**
**2. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన జూనియర్ వైద్యులు, సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి.**
**3. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి, ప్రభుత్వ పరంగా ఆదుకోవాలి.**

కడుపు మంటతో వచ్చిన యువకుడికి కనీస వైద్యం అందించలేని పరిస్థితి జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ఉంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వెంటనే స్పందించి న్యాయం చేయాలని తల్లి పద్మ కోరుతోంది.

# కాటారం మండలంలో కొందరు టీచర్లు

## పాఠాలు చెప్పడం బంద్.. ప్రైవేట్ దందాల జోరు!

- **చిట్టీలు, ప్రైవేట్ వ్యాపారాల్లో తలమునకలయ్యారంటూ ఆరోపణలు.**
- **చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**(భూపాలపల్లి, జోర్దార్: ప్రతినిధి)** పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు పాఠాలు చెప్పడం పక్కనపెట్టి ప్రైవేట్ వ్యాపారాలు, చిట్టీల దందాల్లో నిమగ్నమయ్యారంటూ కాటారం మండలంలో ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. చింతకాని పాఠశాల కాంప్లెక్స్ పరిధిలో పనిచేస్తున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిపై తల్లిదండ్రులు ముఖ్యమంత్రికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు సమాచారం.
ప్రభుత్వం నుంచి నెలకు లక్షల రూపాయల జీతం తీసుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన ఉపాధ్యాయుడు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ప్రైవేట్ వ్యాపారాలపై దృష్టి పెట్టారని తల్లిదండ్రులు ఆరోపించినట్లు తెలుస్తోంది. చిట్టీలు నిర్వహించడం, ఇతర ప్రైవేట్ కార్యకలాపాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల చదువుకు నష్టం కలుగుతోందని వారు ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం.

**ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓ అండదండలంటూ..**

సదరు ఉపాధ్యాయుడు విధులకు సక్రమంగా హాజరుకాకపోయినా, పాఠాలు చెప్పకుండా ప్రైవేట్ వ్యవహారాలు కొనసాగిస్తున్నా ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పైగా వారికి అండగా నిలుస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**ఎంఈఓపైనా ఆరోపణలు**

ఇదిలా ఉండగా భూపాలపల్లి జిల్లాలోని ఓ మండల విద్యాధికారిపైనా ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి. ప్రతిరోజూ ఎల్ఐసీ పేరుతో ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తూ, తన భార్య పేరుతో లక్షల రూపాయల వ్యాపారం నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా ఫోన్ కాల్స్ కూడా స్పందించకుండా, ప్రతి పనికి లంచాలు అడుగుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయని ఉపాధ్యాయ సంఘాలు పేర్కొన్నాయి. ఈ ఆరోపణలపై అధికారిక విచారణ జరిగితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని వారు అంటున్నారు.

**విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి**

ప్రభుత్వ ఉద్యోగులుగా ఉంటూ విధులకు గైర్హాజరవడం, విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా ప్రైవేట్ వ్యాపారాలు నిర్వహించడం వంటి ఆరోపణలు నిజమైతే కఠిన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త రాధాకృష్ణ డిమాండ్ చేశారు.
కాటారం మండలంతో పాటు భూపాలపల్లి జిల్లాలో ఇలాంటి వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపించి, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై సస్పెన్షన్ సహా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆంగోతు రవీందర్ గారిని

## ఘనంగా సన్మానించిన కాటారం మండల శాఖ



**(భూపాలపల్లి జోర్దార్ ప్రతినిధి)**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన (ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్) జిల్లా సర్వసభ్య సమావేశంలో కాటారం మండలానికి చెందిన శ్రీ ఆంగోతు రవీందర్ గారు జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
ఈ సందర్భంగా కాటారం మండల శాఖ నాయకులు మరియు ఉపాధ్యాయులు ఆయనను శాలువాతో కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఎన్నికైన రవీందర్ గారు మాట్లాడుతూ... తనపై నమ్మకంతో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన సంఘ నాయకులకు, ఉపాధ్యాయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తన ఎన్నికకు సహకరించిన మండల శాఖ అధ్యక్షులు అనపర్తి తిరుపతి, ప్రధాన కార్యదర్శి అజ్మీర రవీందర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, సంఘ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు, మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి గారూ.. ఇటు చూడండి!

## ఇంటర్ ఒకేషనల్‌లో జీవో 16కు తూట్లు - నోట్ల కట్టలతో రెగ్యులరైజేషన్ దందా!

**హైదరాబాద్, జోర్దార్ ఇంటర్ విద్యా ప్రతినిధి:**

**అసలేం జరిగింది?**

తెలంగాణ ఇంటర్ విద్యా వ్యవస్థలో 2023లో జరిగిన ఒప్పంద అధ్యాపకుల క్రమబద్ధీకరణలో భారీ అవినీతి కోణం వెలుగు చూసింది. ఇంటర్ విద్యలో సుదీర్ఘకాలంగా తిష్ట వేసిన ఒకేషనల్ విభాగం సూపరింటెండెంట్ స్థాయి అధికారి పెంటయ్య ప్రతి లోపానికి ఒక రేటు నిర్ణయించి, జీవో 16 నిబంధనలను తుంగలో తొక్కి లక్షలు దండుకున్నాడని తీవ్ర ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి.

**నోట్ల కట్టలు ఇస్తే చాలు - అన్నీ రైటేనా?**

ఆరోపణల ప్రకారం, జీవో 16 ప్రకారం నిరంతర సర్వీసు లేకుండా, సర్వీస్ గ్యాప్ ఉన్నా, విదేశాలకు వెళ్లినా సరే, డబ్బు ముట్టజెబితే చాలు క్రమబద్ధీకరణ ఫైల్ క్లియర్ అవుతోంది. ఐఏఎస్ కమిటీల సూచనల పేరు చెప్పి, తనకు నచ్చినట్లుగా శాంక్షన్ పోస్టులను మార్చేస్తూ, అర్హత లేనివారికి గెజిటెడ్ హోదా కట్టబెట్టాడని ఆరోపణ.

**ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే పదుల సంఖ్యలో అక్రమాలు - ఉదాహరణలు**

**ఈ సెక్షన్ సూపరింటెండెంట్ అండతో రెగ్యులర్ అయిన సర్వీస్ గ్యాప్ కేసులు:**

**1. వడ్డేపల్లి పింగిలి కళాశాల:** **ఒక అధ్యాపకురాలు 2003 నుండి 2010 వరకు 7 ఏళ్ల సర్వీస్ గ్యాప్. దూరవిద్య పేరుతో నకిలీ సర్టిఫికెట్లు పెట్టి రెగ్యులర్.**
**2. ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాల (ఎమ్మెల్సీ కోర్సు):** **ఒక లెక్చరర్ 6-7 ఏళ్లు అమెరికాకు వెళ్లి, 7 ఏళ్ల గ్యాప్ తర్వాత 2013లో గుట్టుచప్పుడు కాకుండా తిరిగి జాయిన్ అయి రెగ్యులరైజేషన్.**
**3. ధర్మసాగర్ కళాశాల:** **ఒక అధ్యాపకుడు జగిత్యాల నుండి హనుమకొండకు వచ్చే క్రమంలో 4 ఏళ్ల గ్యాప్.**
**4. వడ్డేపల్లి కళాశాల:** **మరో అధ్యాపకురాలు 2007-2010 మధ్య 3 ఏళ్ల గ్యాప్.**
**5 , 6.హనుమకొండ ఒకేషనల్ కళాశాల (ఓప కోర్సు):** **ఒకరు 2003-2008 మధ్య 5 ఏళ్ల గ్యాప్, మరొకరు బండి అనే అధ్యాపకుడు 2003-2005 గ్యాప్ ఉండి మెమోలు మార్చి రెగ్యులర్.**
**7. పింగిలి కళాశాల:** **మరో అధ్యాపకురాలు 2006-2010 4 ఏళ్ల గ్యాప్, కరీంనగర్ నుండి హనుమకొండ మీదుగా ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా చేరి రెగ్యులర్.**

ఇవి కేవలం ఉదాహరణలు మాత్రమే. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనరల్, ఒకేషనల్ విభాగాల్లో ఇంకా పదుల సంఖ్యలో ఇలాంటి కేసులు ఉన్నాయని సమాచారం.

**సీఎంకు ఫిర్యాదు**

అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు జోక్యం చేసుకోవాలని కోరుతున్నాం.

**1. జీవో 16కు వ్యతిరేకంగా జరిగిన మొత్తం ఒకేషనల్ రెగ్యులరైజేషన్ ఫైళ్లను బయటకు తీయాలి.**
**2. సెక్షన్ సూపరింటెండెంట్ పెంటయ్య మరియు అపాయింట్‌మెంట్ అథారిటీ పాత్రపై సీబీఐ/విజిలెన్స్ విచారణ జరపాలి.**
**3. సర్వీస్ గ్యాప్, విదేశాలకు వెళ్లిన కేసులన్నింటినీ రద్దు చేసి, అక్రమంగా వసూలు చేసిన సొమ్మును రికవరీ చేయాలి.**
**4. 2023 మొత్తం ప్రక్రియను రద్దు చేసి కొత్త నియామక ప్రకటన ఇవ్వాలి.**

నోట్ల కట్టలకు అమ్ముడుపోయిన ఈ వ్యవస్థను ప్రక్షాళన చేయకపోతే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందదు.

# వ్యవసాయంలో ఫేక్ కలకలం!

- **3 సంవత్సరాలో చాలా నకిలీ సర్టిఫికెట్ పై ఉద్యోగం చేస్తున్న వారిని తొలగించిన ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్..**
- **నకిలీలను పక్కనే పెట్టుకొంటున్న అగ్రికల్చర్ ఉన్నత అధికారులు.**
- **పదోన్నతులతో సన్మానాలు..**
- **తెలంగాణ రాష్ట్ర లో మొద్దు నిద్రలో ఎపిసి డైరెక్టర్ లు.**

**(హైదరాబాద్ అగ్రికల్చర్)** రైతులకు అండగా నిలవాల్సిన వ్యవసాయ శాఖలోనే అర్హతలపై అనుమానాలు తలెత్తుతున్నాయి. నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదంటూ ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అసెంబ్లీలో ప్రశ్నించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారం బయటపడిన తర్వాత కూడా కొందరిపై చర్యలు తీసుకోకపోగా, పదోన్నతులు కల్పించడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

**28 మంది అనర్హులైతే.. చర్యలు ఎందుకు లేవు?**

వ్యవసాయ శాఖలో అర్హతల పరిశీలనలో 28 మంది అనర్హులుగా తేలినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిజంగా అధికారిక విచారణలో ఈ సంఖ్య నిర్ధారణ అయి ఉంటే.. ఆ 28 మందిపై శాఖాపరంగా ఏం చర్యలు తీసుకున్నారు? వారి నియామకాలు రద్దయ్యాయా? సర్వీస్ రికార్డులను పరిశీలించారా? అప్పటి నుంచి వారికి లభించిన ప్రయోజనాలు, పదోన్నతుల సంగతేంటి? అన్న ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి. అనర్హతపై విచారణ ఒకవైపు కొనసాగుతుండగానే కీలక బాధ్యతలు, ప్రమోషన్లు ఎలా కల్పించారన్నదే ప్రధాన ప్రశ్నగా మారింది.

**నాన్-ఐకార్ అర్హతలతో కొలువులా?**

వ్యవసాయ రంగంలో విద్యా ప్రమాణాలు, సాంకేతిక అర్హతలకు సంబంధించి గుర్తింపు, సమానత్వం అత్యంత కీలకం. ఈ నేపథ్యంలో నాన్-ఐకార్ సంస్థల నుంచి పొందిన డిగ్రీలు లేదా అనుమానాస్పద సర్టిఫికెట్లతో కొందరు కొలువుల్లో చేరారన్న ఆరోపణలు చర్చకు దారితీస్తున్నాయి. సర్టిఫికెట్లు అసలైనవేనా? సంబంధిత కోర్సులకు అధికారిక గుర్తింపు ఉందా? నియామక సమయంలో విద్యార్హతలను ఎవరు పరిశీలించి ధ్రువీకరించారు? ఒకవేళ ధ్రువీకరణలో లోపాలు జరిగితే అందుకు బాధ్యులెవరు? అన్న అంశాలపై సమగ్ర విచారణ జరగాలన్న డిమాండ్లు బలంగా వినిపిస్తున్నాయి.

**వివాదంలో ఓఎస్డీ విద్యార్హత**

వ్యవసాయ శాఖ ఓఎస్డీ విద్యార్హత అంశంపైనా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన పొందిన డిగ్రీ, దాన్ని జారీ చేసిన విద్యాసంస్థ గుర్తింపుపై స్పష్టత రావాల్సి ఉంది. అయితే ఓఎస్డీ డిగ్రీ పూర్తిగా ఫేక్ అని తేల్చే అధికారిక ఆధారాలు ఇప్పటివరకు బహిర్గతం కాలేదు. దీనిపై సంబంధిత విశ్వవిద్యాలయం లేదా ప్రభుత్వం ఇచ్చే అధికారిక ధ్రువీకరణే కీలకం కానుంది.

**విచారణ ఫైళ్లు ఎవరి వద్ద ఆగాయి?**

ఉద్యోగుల విద్యార్హతలపై ఆరోపణలు వచ్చినప్పుడు సాధారణంగా సర్టిఫికెట్ల పునఃపరిశీలన జరిపి తగిన చర్యలు తీసుకోవాలి. కానీ ఈ ప్రక్రియ ఏ దశలో ఆగిపోయింది? ఫైళ్లు ఎవరి వద్ద పెండింగ్‌లో ఉన్నాయి? విచారణ పూర్తి కాకుండానే పదోన్నతులు ఎలా లభించాయి? అన్న ప్రశ్నలకు శాఖ వర్గాలు సమాధానం చెప్పాల్సి ఉంది. రైతు సంక్షేమాన్ని చూసే కీలక శాఖలో వ్యవస్థపై నమ్మకం దెబ్బతినకుండా ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది.

# రాహుల్ గాంధీ సహా ఇండియా బ్లాక్ కూటమి నేతల అరెస్ట్.. ఢిల్లీలో ఉద్రిక్తత



సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా కోరుతూ ఢిల్లీలోని ఆకాశవాణి భవన్ వద్ద ఇండియా కూటమి నేతలు ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే.
ఈ ఆందోళనలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ఆయన సోదరి ప్రియాంకా గాంధీ సహా కీలక నేతలను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో అక్కడ పరిస్థితి ఆందోళనకరంగా మారింది.
ఇండియా బ్లాక్ ఎంపీలు మంగళవారం పార్లమెంట్ నుంచి ఈసీఐ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించాలని భావించారు. ఇందుకోసం కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ, ఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ సహా వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.
ఇండియా కూటమికి చెందిన పలువురు ఎంపీలు, ఇతర నేతలు హాజరయ్యారు. అయితే, వీరిని ఈసీఐ భవనం వద్దకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆకాశవాణి భవన్ వద్ద నేతలు ఆందోళనకు దిగారు. దీంతో వీరిని మంగళవారం రాత్రి ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.
కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ, కేసీ వేణుగోపాలు, పవన్ ఖేరా, అఖిలేష్ యాదవ్ వంటి నేతల్ని పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. నేతలు సహా కార్యకర్తలు, పోలీసులకు మధ్య ఘర్షణ తలెత్తింది. ఈ ఘటనకు సంబంధించిన సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది

# ఈసీపై నిరసనలకు బీజేడీ మద్దతు..

## నవీన్ పట్నాయక్‌కు థ్యాంక్స్ చెప్పిన మమత..!

న్యూఢిల్లీలో ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం వద్ద విపక్షాల నిరసనకు బిజూ జనతాదళ్ మద్దతు తెలిపింది.
చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి చేపట్టిన మార్చ్ లో బీజేడీ ఎంపీలు పాల్గొన్నారు.
బీజేడీ ప్రతి పక్ష కూటమిలో అధికారిక భాగస్వామి కాకపోయినప్పటికీ ఈ నిరసనకు బీజేడీ మద్దతి వ్వడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.
నిరసనకు బీజేడీ మద్దతు ప్రకటించడంపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ స్పందించారు. నవీన్ పట్నాయక్‌కు మమత ధన్యవాదాలు తెలిపారు. విపక్ష పార్టీల మధ్య సమన్వయం అవసరమన్నారు. బీజేడీ ఎంపీలు మానస్ మంగరాజ్, సులతా దేవ్ విపక్షాల మార్చ్‌లో పాల్గొన్నారు.





పార్టీ అధినేత, ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఆదేశాల మేరకే నిరసనలో పాల్గొన్నట్లు మంగరాజ్ తెలిపారు.
అయితే ఇండియా కూటమిలో బీజేడీ చేరలేదని ఆ పార్టీ ఎంపీ సులతా దేవ్ స్పష్టంచేశారు. తమ పార్టీ ఇండియా కూటమితోనూ, ఎన్డీయేతోనూ సమదూరం పాటిస్తోందని పేర్కొన్నారు.
ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ప్రజాస్వామ్య సంస్థల పరిరక్షణ కోసం మాత్రమే ఈ నిరసనలో పాల్గొంటున్నామని చెప్పారు




# కల్ట్ బాయ్స్ మళ్లీ వచ్చేస్తున్నారు.

2018లో విడుదలైన యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ 'హుషారు' సినిమా సంచలన విజయం సాధించింది. చిన్న సినిమా ట్యాగ్ తో రిలీజైన బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లనే రాబట్టింది. ఇప్పుడీ సూపర్ హిట్ సినిమాకు సీక్వెల్ కూడా వస్తోంది. తాజాగా ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు.కుర్రకారులో సరికొత్త ఉత్సాహాన్ని నింపిన ఐకానిక్ ఫ్రాంచైజీ మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. 2018లో విడుదలై యూత్‌లో మంచి క్రేజ్ సొంతం చేసుకున్న 'హుషారు' చిత్రం ఎంతటి ఘన విజయాన్ని అందుకుందో మనందరికీ తెలుసు. ఆ సక్సెస్ తర్వాత..తాజాగా అందరిలో ఆసక్తిని పెంచుతూ దర్శకుడు శ్రీ హర్ష 'హుషారు 2'ను సీక్వెల్‌ను అధికారికంగా ప్రకటించారు. దీని టైటిల్ అనౌన్స్మెంట్ పోస్టర్‌ను కూడా రిలీజ్ చేశారు. టైటిల్ పోస్టర్‌ను గమనిస్తే.. మొదటి భాగంలో ఐదుగురు స్నేహితులు రూపొందించిన కబూమ్ బీరు ఓ ట్రక్కులో ఉంది. ఆ ట్రక్కుకు రెండు వైపులా కొందరు పట్టుకుని బలంగా లాగుతున్నారు. వారికి తాడులా పాము కనిపిస్తోంది. పాము మధ్యలో స్నేహితులు చిక్కుకుని భయపడుతున్నారు. ట్రక్కు కింద తాబేలు ఉంది. కాస్త దూరంలో బంగారు నగలుతో ఉన్న పెట్టె ఉంది. పోస్టర్ వెనుక ఫ్యాక్టరీ ఉంది. పోస్టర్‌ను చూస్తుంటే.. దేవతలు, రాక్షసులు కలిసి అమృత మథనం చేసిన కథ మనకు గుర్తుకు వస్తుంది. ఆ కథకు, ఈ సీక్వెల్‌కు ఉన్న లింకేంటి? అనే విషయం తెలియాలంటే హుషారు 2 సినిమా వచ్చే వరకు ఆగాల్సిందే. 2018లో విడుదలైన యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ 'హుషారు' సినిమా సంచలన విజయం సాధించింది. చిన్న సినిమా ట్యాగ్ తో రిలీజైన బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లనే రాబట్టింది. ఇప్పుడీ సూపర్ హిట్ సినిమాకు సీక్వెల్ కూడా వస్తోంది. తాజాగా ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు.రెట్టింపు ఫన్, మ్యాడ్‌నెస్, నాన్‌స్టాప్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో 'హుషారు 2' తెరకెక్కనుంది. ఒరిజినల్ 'హుషారు'ను తెలుగు రాష్ట్రాల ప్రేక్షకుల్లో కల్ట్ హిట్‌గా నిలిపిన ఎనర్జీ, ఎంటర్‌టైన్‌మెంట్‌ను ఈ సీక్వెల్ మరోసారి అందించనుంది.ఒరిజినల్ క్రియేటర్ రిటర్న్స్

2018లో వచ్చిన 'హుషారు' చిత్రానికి కథ రాసి దర్శకత్వం వహించిన డైనమిక్ డైరెక్టర్ శ్రీ హర్ష కోనుగంటి మరోసారి మెగాఫోన్ పట్టుకోనున్నారు. యూత్ కల్చర్, ఆధునిక సంబంధాలు, కామెడీ టైమింగ్‌పై మంచి పట్టున్న శ్రీ హర్ష. మరింత భారీగా, మరింత కొత్తగా రూపొందనున్న 'హుషారు 2'కు దర్శకత్వం వహించనున్నారు.శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్.. ఏడాది చివర్లో గ్రాండ్ రిలీజ్

సినిమా ప్రధాన షూటింగ్ షెడ్యూల్స్‌ను పూర్తి చేసుకుంది. ప్రస్తుతం శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రేక్షకులకు అత్యున్నత స్థాయి సినిమాటిక్ అనుభూతిని అందించేందుకు చిత్ర యూనిట్ సిద్ధమవుతోంది. ఏడాది చివర్లో సినిమాను గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.ఈ సినిమాలో రాహుల్ రామకృష్ణ, అశోక్ గల్లా, రవి అంథోని, దినేష్ తేజ్, శశిధర్ కోచర్లకోట, విధి యాదవ్, అభిజ్ఞ ఉతులూరు, భగవాన్ తివారి, జతిన్ గోసామి, రజయ్ రోవన్ తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.



# నాకు ఎలాంటి బినామీ ఆస్తులు లేవు.

సినీ పరిశ్రమలో సెలబ్రిటీలపై సోషల్ మీడియాలో వచ్చే రూమర్లు ఒక్కోసారి తీవ్ర దుమారం రేపుతుంటాయి. తాజాగా టాలీవుడ్, బాలీవుడ్‌లలో అనేక హిట్ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్న రకుల్ ప్రీత్ సింగ్ తనపై వస్తున్న తప్పుడు వార్తల పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన నివాసాలపై ఐటీ (ఇన్కమ్ టాక్స్) సోదాలు జరిగాయని, అలాగే భారీగా బినామీ ఆస్తులు ఉన్నాయంటూ కొన్ని మీడియా మాధ్యమాలలో ప్రసారమైన కథనాలపై ఆమె తీవ్రంగా స్పందించారు.ఆ వార్తల్లో ఏమాత్రం నిజం లేదని, అవన్నీ పూర్తిగా నిరాధారమైనవని ఆమె స్పష్టం చేశారు. ఈ విషయంపై సోషల్ మీడియాలో సుదీర్ఘ పోస్ట్ చేశారు. ఎలాంటి ప్రాథమిక సమాచారం లేకుండా, కేవలం సంచలనం కోసం కొందరు నిరాధారమైన వార్తలను ప్రచారం చేయడం బాధాకరమని అన్నారు. తన ప్రతిష్టను దిగజార్చేలా, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రసారమవుతున్న ఈ ఫేక్ వార్తలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆమె గట్టిగా డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన జర్నలిజం పేరుతో కొందరు ఇలాంటి తప్పుడు కథనాలు ప్రసారం చేయడం పట్ల ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఆ వార్తల్లో ఏమాత్రం నిజం లేదని, అవన్నీ పూర్తిగా నిరాధారమైనవని ఆమె స్పష్టం చేశారు. ఈ విషయంపై సోషల్ మీడియాలో సుదీర్ఘ పోస్ట్ చేశారు. ఎలాంటి ప్రాథమిక సమాచారం లేకుండా, కేవలం సంచలనం కోసం కొందరు నిరాధారమైన వార్తలను ప్రచారం చేయడం బాధాకరమని అన్నారు. తన ప్రతిష్టను దిగజార్చేలా, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రసారమవుతున్న ఈ ఫేక్ వార్తలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆమె గట్టిగా డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన జర్నలిజం పేరుతో కొందరు ఇలాంటి తప్పుడు కథనాలు ప్రసారం చేయడం పట్ల ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఇలాంటి తప్పుడు వదంతులను ఎవరూ నమ్మవద్దని రకుల్ ప్రీత్ సింగ్ తన అభిమానులకు, శ్రేయోభిలాషులకు విజ్ఞప్తి చేశారు. ఒక సెలబ్రిటీ వ్యక్తిగత జీవితంపై, ఆర్థిక లావాదేవీలపై నిరాధారమైన ఆరోపణలు చేయడం చట్టరీత్యా కూడా నేరమని, భవిష్యత్తులో ఇలాంటి తప్పుడు వార్తలు ప్రసారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు సినీ వర్గాల్లో, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి.ఇలాంటి తప్పుడు వదంతులను ఎవరూ నమ్మవద్దని రకుల్ ప్రీత్ సింగ్ తన అభిమానులకు, శ్రేయోభిలాషులకు విజ్ఞప్తి చేశారు. ఒక సెలబ్రిటీ వ్యక్తిగత జీవితంపై, ఆర్థిక లావాదేవీలపై నిరాధారమైన ఆరోపణలు చేయడం చట్టరీత్యా కూడా నేరమని, భవిష్యత్తులో ఇలాంటి తప్పుడు వార్తలు ప్రసారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు సినీ వర్గాల్లో, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి.



# ఇట్స్ అఫీషియల్.. ఓటీటీలో సూరి-సుహాస్‌ల 150 కోట్ల బ్లాక్ బస్టర్ మూవీ..

తమిళ నటుడు సూరి, టాలీవుడ్ వర్సటైల్ యాక్టర్ సుహాస్ ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన సినిమా 'మండాడి'. జాతీయ అవార్డు గ్రహీత దర్శకుడు వెట్రిమారన్ నిర్మించిన ఈ సినిమాకు మదిమారన్ పుగళేంది దర్శకత్వం వహించారు. రిలీజ్ కు ముందే ఈ సినిమా నుంచి వచ్చిన కంటెంట్ ఆడియెన్స్ లో ఇంట్రెస్ట్ క్రియేట్ చేసింది. టీజర్స్, పోస్టర్స్, ట్రైలర్స్ కూడా ఆడియెన్స్ ను బాగానే ఆకట్టుకున్నాయి. అందుకు తగ్గట్టుగానే సెప్టెంబర్ 10న రిలీజైన మండాడి సినిమాకు మొదటి షో నుంచే సూపర్ హిట్ టాక్ వచ్చింది. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్ తో తెరకెక్కిన ఈ సినిమాలో సముద్రంలో సాగే పడవల పోటీలు, సుహాస్- సూరిల నటన, యాక్షన్ ఎలిమెంట్స్ ఆడియెన్స్ కు సరికొత్త థ్రిల్ అందించాయి. అందుకే పోటీగా కార్తీ సర్దార్ 2 సినిమా రిలీజైనా మండాడి సినిమాకే మంచి కలెక్షన్లు వచ్చాయి. తమిళంతో పాటు తెలుగులోనూ మండాడి మూవీకి రికార్డు కలెక్షన్లు వచ్చాయి. ఓవరాల్ గా ఈ సినిమాకు రూ. 150 కోట్లకు పైగానే కలెక్షన్లు వచ్చినట్లు ట్రేడ్ నిపుణులు చెబుతున్నారు. థియేటర్లలో బ్లాక్ బస్టర్ గా నిలిచిన మండాడి సినిమా ఇప్పుడు ఓటీటీలోకి రానుంది. ఈ మేరకు అధికారిక ప్రకటన కూడా వచ్చేసింది.

'మండాడి' సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. ఈ గురువారం(అక్టోబర్ 08) నుంచి ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా ఓటీటీ స్ట్రీమింగ్ కు రానుంది. ఈ విషయాన్ని నెట్ ఫ్లిక్స్ అధికారికంగా ప్రకటించింది. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లోనూ మండాడి స్ట్రీమింగ్ కానుంది. ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ పతాకంపై ఎల్రెడ్ కుమార్ మండాడి చిత్రాన్ని నిర్మించారు. మహిమా నంబియార్, సత్యరాజ్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో మెరిసారు. ఈ సినిమాకు జీవీ ప్రకాశ్ కుమార్ అందించిన సంగీతం, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ విమర్శకుల ప్రశంసలు అందుకున్నాయి. మరి థియేటర్లలో మండాడి సినిమాను మిస్ అయ్యారా? అయితే ఎంచెక్కా ఓటీటీలో



# సింపుల్‌గా బీచ్‌లో షార్ట్స్ వేసుకుని పెళ్లి చేసుకుందామనుకున్నా

టాలీవుడ్ మోస్ట్ లవబుల్ జంటలలో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంట ఒకటి. ప్రస్తుతం వీరిద్దరు జంటగా నటిస్తున్న సినిమా రణబాలి. ఈ మూవీ ప్రమోషన్లలో భాగంగా ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న వీరిద్దరు తమ ప్రేమ, పెళ్లి గురించి, అలాగే రణబాలి సినిమా విశేషాలు, వ్యక్తిగత జీవితాలకు సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన వివాహ ఆలోచనల గురించి మాట్లాడుతూ, విజయ్ దేవరకొండ తనకు రెండు విభిన్నమైన వ్యక్తిత్వాలున్నాయని సరదాగా వెల్లడించారు.ఒక వైపు, ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా, బీచ్ ఒడ్డున షార్ట్స్‌తో చాలా సింపుల్ గా పెళ్లి చేసుకోవాలని అనుకున్నారట. "చాలా సింపుల్ గా చేసుకుందాం" అని తన మొదటి ఆలోచనను పంచుకున్నారు. అయితే ఈ ఆలోచన తన తల్లికి నచ్చలేదని.. పది రోజులు ఏడ్చిందని అన్నారు పెద్ద కొడుకు పెళ్లి ఇట్లా చేస్తే ఎలా అని గొడవ చేసిందని సరదాగా చెప్పారు. దీంతో ఇలా కాదు కింగ్ లా దిగాలని ఒంటిపై బంగారం వేసుకుని పెళ్లి చేసుకున్నానని చెప్పుకొచ్చారు విజయ్.

ఒక వైపు, ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా, బీచ్ ఒడ్డున షార్ట్స్‌తో చాలా సింపుల్ గా పెళ్లి చేసుకోవాలని అనుకున్నారట. "చాలా సింపుల్ గా చేసుకుందాం" అని తన మొదటి ఆలోచనను పంచుకున్నారు. అయితే ఈ ఆలోచన తన తల్లికి నచ్చలేదని.. పది రోజులు ఏడ్చిందని అన్నారు పెద్ద కొడుకు పెళ్లి ఇట్లా చేస్తే ఎలా అని గొడవ చేసిందని సరదాగా చెప్పారు. దీంతో ఇలా కాదు కింగ్ లా దిగాలని ఒంటిపై బంగారం వేసుకుని పెళ్లి చేసుకున్నానని చెప్పుకొచ్చారు విజయ్.రష్మిక మందన్న వివాహ వేడుకలకు తన విధానాన్ని వివరించారు. పెళ్లి ఏర్పాట్లు, బాధ్యతలను ఇతరులకు అప్పగించి, ఆ మూడు రోజులు తాను పూర్తిగా వేడుకను ఆస్వాదించాలనుకుంటున్నానని తెలిపారు. "ఆ త్రీ డేస్ పెళ్లి త్రీ డేస్ నాకు అసలు ఎంజాయ్ చేయాలి" అని ఆమె రణబాలి చిత్రయూనిట్ ను అడిగినట్లు తెలిపారు. వేడుక ముందు, తర్వాత అన్ని బాధ్యతలను నిర్వర్తిస్తానని, కానీ పెళ్లి రోజులు మాత్రం స్వేచ్ఛగా ఉండాలనుకున్నాని అన్నారు. రష్మిక మందన్న వివాహ వేడుకలకు తన విధానాన్ని వివరించారు. పెళ్లి ఏర్పాట్లు, బాధ్యతలను ఇతరులకు అప్పగించి, ఆ మూడు రోజులు తాను పూర్తిగా వేడుకను ఆస్వాదించాలనుకుంటున్నానని తెలిపారు. "ఆ త్రీ డేస్ పెళ్లి త్రీ డేస్ నాకు అసలు ఎంజాయ్ చేయాలి" అని ఆమె రణబాలి చిత్రయూనిట్ ను అడిగినట్లు తెలిపారు. వేడుక ముందు, తర్వాత అన్ని బాధ్యతలను నిర్వర్తిస్తానని, కానీ పెళ్లి రోజులు మాత్రం స్వేచ్ఛగా ఉండాలనుకున్నాని అన్నారు. వంట విషయానికి వస్తే, రష్మిక ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు, ముఖ్యంగా పాన్‌కేక్‌లు బాగా చేస్తారని విజయ్ చెప్పారు. అయితే, ఆమె వంట చేసేటప్పుడు వంటగదిని చాలా గందరగోళంగా మారుస్తుందని సరదాగా అన్నారు. "కిచెన్ షెల్ఫ్ కి మేడమ్ అక్కడ కుకింగ్ చేసిందంటే అక్కడ ఏదో వార్ జరిగినట్టు ఉంటది" అని విజయ్ వివరించారు. రష్మిక పాన్‌కేక్‌లను విజయ్ తల్లి, తండ్రి కూడా ఎంతగానో ఇష్టపడతారని, తరచుగా ఆమెను చేయమని అడుగుతుంటారని తెలిపారు.

# బిగ్‌బాస్ ఐదో వారం నామినేషన్స్‌లో ఏడుగురు కంటెస్టెంట్స్.



. డేంజర్ జోన్‌లో ఉన్నది ఎవరంటే?

బిగ్ బాస్ తెలుగు 10వ సీజన్ హోరాహోరీగా సాగుతోంది. సెప్టెంబర్ 07న ప్రారంభమైన ఈ రియాలిటీ షో ఇప్పటికే సక్సెస్ ఫుల్ గా నాలుగు వారాలు పూర్తి చేసుకుంది. ఇప్పుడు ఐదో వారంలోకి అడుగు పెట్టింది. మొదటి వారం ఛైత్ర ఎలిమినేట్ కాగా రెండో వారంలో కృష్ణుడు బిగ్ బాస్ హౌస్ నుంచి బయటకు వెళ్లిపోయాడు. ఇక మూడో వారం ఎలాంటి ఎలిమినేషన్ జరగలేదు. అయితే నాలుగో వారం అనూహ్యంగా సృష్టి వ్యాకరణం బిగ్ బాస్ నుంచి ఎలిమినేట్ అయ్యింది. ఇక సోమవారం అంటేనే బిగ్ బాస్ లో నామినేషన్ల రచ్చ ఉంటుంది. అయిదో వారం నామినేషన్ ప్రక్రియ కూడా రసవత్తరంగా సాగిందని తెలుస్తోంది. కంటెస్టెంట్లు ఒకరి తప్పులను మరొకరు చెప్తూ, మాటల యుద్ధానికి దిగారు. త్రిగుణ్, అపూర్వ, రోహిత్, ముఖేష్, వర్షిణి మధ్య ఎక్కువగా సంభాషణలు జరిగినట్టు ప్రోమోలు చూస్తే అనిపిస్తోంది. మరీ ముఖ్యంగా అపూర్వ, త్రిగుణ్ మధ్య మాటల యుద్ధం ఎక్కువగా అయినట్టు కనిపిస్తోంది. మధ్యలో ముఖేష్, వర్షిణిల పేర్లను కూడా అపూర్వ తీసినట్టు అనిపిస్తోంది. మొత్తానికి ఐదో వారం నామినేషన్స్ కూడా హోరాహోరీగానే జరిగినట్లు తెలుస్తోందిబిగ్ బాస్ 10 తెలుగు సీజన్ అయిదో వారంలో త్రిగుణ్, అమన్, రోహిత్, శాలిని, అపూర్వ, రాంప్రసాద్, చరణ్ నామినేట్ అయ్యారని సమాచారం. ఇదిలాఉటే ఈ వారం హౌస్ లో డబుల్ ఎలిమినేషన్ పక్కాగా ఉంటుందని టాక్. ఎందుకంటే

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224